

విడిప్రతి 15/-
నవంబరు 2010
స్పందన
ఆధ్యాత్మిక మాసపత్రిక
కన్నీటితో విత్తేవారు సంతోషగానముతో పంట కోస్తారు. కీర్తన 126:5
దేవుని సేవలో మనం ఇచ్చే ప్రతి కానుక
విత్తనమై ఇహపరాలలో నూరంతల ప్రతిఫలాన్నిస్తుంది.

# విజయవాడలో ఆర్ఫనేజ్, ప్రార్థన మందిరము

**స్పందన-సేవియర్స్ హార్ట్‌బీట్ పరిచర్యలలో దేవుని మహిమార్థమై అనేక కార్యక్రమాలు చేపట్టాము అంటే అది మా ప్రియ పాఠకుల ప్రార్థనలు, ఆర్థిక సహకారం. దేవునికి స్తోత్రాలు.**

ప్రస్తుతం విజయవాడ, గుణదల, ఇ.యస్.ఐ హాస్పటల్ రోడ్‌లో 4.5 సెంట్ల స్థలం తీసుకోటానికి ప్రభువు కృప చూపారు. ఈ స్థలంలో ప్రార్థనా మందిరం ఒకటి, లిటిల్ ఏంజల్ హోం-అనాథ, పేద పిల్లలకు ఒక నివాసం ఏర్పాటు చేయాలని తలస్తూ ప్రార్థిస్తున్నాము.

మందిరానికి సుమారుగా 8 లక్షలు, పిల్లల ఆశ్రమానికి మరో 5 లక్షలు ఖర్చవుతాయని ఇంజనీర్ల అంచనా! మా పాఠకులందరూ ఈ విషయమై మాతో ఏకీభవించి ప్రార్థించాలని మనవి చేస్తున్నాము. అలాగే ఈ పనిలో సహకరించాలని, ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే మీ సేవాకానుకలు పంపి సహకరించాలని మనవి.




లక్షరూపాయలు ఇవ్వగలిగిన వారు
13 మంది కావాలి, లేదా

50 వేలు ఇవ్వగలిగిన వారు
26 మంది కావాలి, లేదా

25 వేలు ఇవ్వగలిగిన వారు
52 మంది కావాలి, లేదా

10 వేలు ఇవ్వగలిగిన వారు
130 మంది కావాలి, లేదా

5 వేలు ఇవ్వగలిగిన వారు
260 మంది కావాలి.

మీరిచ్చే ఎంత చిన్న మొత్తమైనా ఈ సేవలో గొప్ప సాయమని మరువకండి. కొన్ని వేలమందికి మన పత్రిక ప్రతి నెలా అందుతుంది, ఇన్ని వేలలో ఏ కొద్దిమంది ఈ సేవకు ముందుకు వచ్చినా సులభంగా ఈ నిర్మాణాన్ని పూర్తి చేయవచ్చును. పరమపదించిన మీ ప్రియుల పేరు మీద గాని, మీరు ప్రేమించి అభిమానించే మీ తల్లిదండ్రులు, పిల్లల జ్ఞాపకార్థం గాని నిర్మించాలని ఆశిస్తే మమ్మును సంప్రదించండి.

**ముఖ్యంగా ప్రార్థించండి, ఈ సేవలో మీ వంతు కర్తవ్యమేమిటో ప్రభువును అడగండి.**
**ప్రభువు మిమ్మును ప్రేరేపించిన ప్రకారం ఈ సేవలో సహకరించాలని మనవి.**

మరిన్ని వివరాలకు


## స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక
**ఇ.యస్.ఐ హాస్పటల్ రోడ్, గుణదల, విజయవాడ - 520004**

1976 - 2010 34
సంవత్సరాలుగా దేవుని అపార కృపలో

# స్పందన
ఆధ్యాత్మిక మాస పత్రిక

*The largest circulated Telugu Christian monthly since 34 years*

నవంబర్ 2010 | సంపుటి 34 | సంచిక 10

వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు:
ఆచార్య ఆరార్కే మూర్తి

ప్రచురణకర్త, సంపాదకులు:
డా॥ దేవసహాయం దండల

సహకారం:
పాస్టర్ పి. సురేశ్ బాబు

సంపాదక వర్గం:
పాస్టర్ జి. దేవరాజు, బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, బ్రదర్ ఆర్. ఎలూజై, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్

సహాయ సంపాదకులు:
బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్

## ఈ సంచికలో..

| | |
|---|---|
| దేవునికెంత ఇవ్వాలి | 6 |
| దేవునికి ఇవ్వాలి | 8 |
| విశ్వాసవీరులు | 10 |
| విజయము - పరీక్ష | 12 |
| పరిశుద్ధమైనది | 14 |
| మోకాళ్ళ అనుభవం | 16 |
| రక్షించిన నా యేసు | 18 |
| రొట్టెలు చేపలు మిగిలిపోయాయి | 20 |
| కుష్టప్రసంగాలు | 22 |
| Recognizing God's.. | 24 |
| ప్రకటన గ్రంథం | 28 |

మా అడ్రస్
**స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక**
51-4-12, ఇ.ఎస్.ఐ హాస్పటల్ రోడ్, గుణదల,
విజయవాడ - 520 004, ఫోన్ : 2456547,

E-mail: spandana1976@gmail.com

### చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశంలో |
|---|---|---|
| 1 సంవత్సరం | రూ. 150 | $20 |
| జీవిత సభ్యత్వం | రూ. 2000 | $200 |
| పోషక సభ్యత్వం | రూ. 150 (ప్రతినెల) | $20 |

**ప్రత్యేక మనవి**

అందరికీ అందుబాటులో ఉండాలని సం. చందా రు.150 గానే ఉంచాము. వాస్తవానికి సుమారుగా రు.200/- ఖర్చవుతుంది. పరిచర్య అభివృద్ధి కోసం ప్రార్థించి, ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే మీ సేవా కానుకలు పంపాలని మనవి. కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన **(SPANDANA)** పేరు మీద మా అడ్రస్‌కు పంపాలి. మీ కానుక అందిన వెంటనే స్పందన ఆఫీసు నుండి ఉత్తరం రాస్తాము.

అకౌంట్ పేరు "స్పందన"
ఆన్‌లైన్ అకౌంట్ నం. 015810100016691
ఆంధ్రాబాంక్, గుణదల, విజయవాడ.

Founder & Chief Editor
ACHARYA R.R.K.MURTHY

Printed, Published and owned by
DEVASAHAYAM DANDALA
Printed at Spandana Offset Printers, Suryaraopet, VJA-2. Ph:2430148, For Spandana Graphics & Published from # 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.

# స్పందన ప్రతిస్పందన





## ప్రయోజనకరంగా

స్పందన పత్రిక మాకు పంపిస్తున్నందుకు కృతజ్ఞతలు. పత్రికలోని విషయాలు మా ఆత్మీయ జీవితాలకు ప్రయోజనకరంగా ఉన్నాయి. దేవుడు మీ పత్రికా పరిచర్యను అత్యధికంగా అభివృద్ధి పరచాలని దేవునికి ప్రార్థిస్తున్నాము.

***ఎ. షాలేమ్ఇశ్రాయేలు, విశాఖపట్నం.***

## జీవాహారము

మీరు పంపించుచున్న స్పందన ప్రతినెల క్రమముగా అందుచున్నది. మాకు కావలిసిన ఆ జీవాహారము అందించుచున్నందులకు మీకు మా వందనములు. మీరు చేయుచున్న రేడియో, టీ.వీ పరిచర్యల కొరకు ప్రార్థిస్తున్నాము.

***కె. సరస్వతి భాయి, విశాఖపట్నం.***

## నిర్విరామ కృషి

స్పందన బృందమువారికి ప్రభువు నామమున నా హృదయపూర్వక వందనాలు. మీ యొక్క నిర్విరామ కృషికి ఎంతో అభివందనములు. దైవానుగ్రహము వలన మీ యొక్క పరిచర్య ఇంకా అభివృద్ధి చెందాలని మా అనుదిన ప్రార్ధనలో దేవునికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఆరార్కేగారి ఆయురారోగ్యముల కొరకు ప్రార్థిస్తున్నాము. ప్రచురణ, సహకార, సంపాదక వర్గముల వారికి మా ప్రత్యేక వందనాలు. మెదడుకు మేత, గ.ను.క ఆధ్యాత్మిక ఆహారముగా ఎంతో ఉత్సాహాన్ని కలిగించుచున్నవి.

***జె. సరోజిని, రాజమండ్రి.***

## ఆశీర్వదించబడినాను

మీరు ప్రసారం చేయుచున్న స్పందన కార్యక్రమాలను నేను క్రమం తప్పకుండా శుభవార్తలో చూస్తూ నేను ఎంతో ఆశీర్వాదించబడినందుకు దేవునికి స్తోత్రములు, మీకు నా వందనములు. ***కె. జనార్థనరావు, సిరిపురం.***

## చాలా బావుంది

అయ్యా మీరు ప్రసారం చేస్తున్న స్పందన టీ.వీ కార్యక్రమం చాలా బావుంది. ఆచార్య ఆరార్కే మూర్తిగారు చెబుతున్న మాటలు, వ్యాఖ్యానం ఎంతో బావున్నాయి.

***వి. రవికుమార్, తిరువూరు.***

## ఆధ్యాత్మిక మర్మాలు

స్పందన మాసపత్రిక ఎడిటర్ గారికి వందనములు. అయ్యా నేను ప్రతి నెల పత్రిక చదివి అందలి దైవ సందేశములు చదివి మాకు తెలియని ఎన్నో ఆధ్యాత్మిక విషయములు తెలుసుకొనుచున్నాము. అక్టోబర్ పత్రికలోని బైబిలుయువకులు, పరలోకధనము, అన్యాయపుసిరి, నిర్గమకాండము, మొదలైన వాక్యసందేశములను చదివి ఆధ్యాత్మికమైన మర్మములు తెలుసుకొని యున్నాము. ప్రతినెల గ.ను.క ను పూర్తి చేసి పంపించుచున్నాను. ఇంకా అనేక వాక్య మర్మాలు తెలియజేయాలని ప్రార్థిస్తున్నాను.

***వి. ప్రసాదరావు, ఆర్. యర్రపాలెం.***

## ఆనందంగా ఉంది

ఎడిటర్ గారికి వందనములు. స్పందన పుస్తకంలోని ప్రతి ఒక అంశము, ముఖ్యంగా గళ్ళనుడికట్టు, మెదడుకు మేత మాకు బైబిల్ జ్ఞానాన్ని హెచ్చింపజేస్తున్నాయని తెలుపుటకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఇంకా ఇలాంటివి చాలాచాలా రాస్తూ మమ్ములను ఆధ్యాత్మికంగా నడిపిస్తారని కోరుచున్నాము.

***టి. సువర్ణరాజరత్నం, కడప.***

## దైవవాక్యములు

ప్రభువు నామములో ఆరార్కే గార్కి, దేవగార్కి వందనాలు. మీరు వ్రాస్తున్న ఆర్టికల్స్ మా హృదయాలను తాకుతున్నాయి.

***యన్. నర్సింగరావు, నర్సంపేట.***

# సంపాదకీయం....

సామెతలు 11:25 నీళ్ళుపోసేవారికి నీళ్ళు పోయబడతాయి. దాతృత్వం బలవంతంమీద రాదు. దేవుని బిడ్డల నూతన స్వభావం దానశీలము యేసుప్రభువు నిన్ను నన్ను పిలిచింది ఊరికే నమ్మటానికి కాదు. ఆయనకు చెంది ఉండటానికి. రోమా 12:5 అనేకులమైన మనము ఒక్క శరీరముగా ఉండి ఒకరినొకరము ప్రత్యేకముగా అవయవములమై ఉన్నాము. నీవు క్రీస్తు అనే శరీరంలో ఒక అవయవము గనుక నీవు క్రీస్తుకు చెంది ఉన్నావు. అదే సమయంలో మిగతా అవయవాలన్నిటికీ చెంది ఉన్నావు. దేవుని కుటుంబంలో ప్రతి ఒక్కరూ మొత్తం కుటుంబాన్ని గురించి శ్రద్ధ వహించాలి. ప్రభువు తన ప్రజలందు ప్రీతిగలవాడు. శరీరంలో సాటి అవయవముగా నీవు నీ బాధ్యత సక్రమంగా నిర్వర్తించాలి. యేసును నీ జీవితంలో మహిమ పర్చాలంటే ఆయనకు ప్రధమ స్థానమివ్వాలి. నిత్యత్వపు విలువలను పాటించాలి. క్రీస్తు న్యాయపీఠమెదుట నిలిచినప్పుడు ఆయన నీ లెక్కలు చూస్తాడు. నీవు పూర్తిగా ఆయనకు లోబడ్డావా? నీ చిత్తాన్ని ఆయన చిత్తానికి లోబరిచావా? ఆయన ముఖంలోకి నీవు ధైర్యంగా చూడగలవా?

లూకా 16:10 “మిక్కిలి కొంచెంలో నమ్మకంగా ఉండేవాడు ఎక్కువలో కూడా నమ్మకంగా ఉంటాడు” - అన్నాడు యేసు. చిన్న చిన్న విషయాలలో నమ్మకంగా ఉంటే దేవుడు గొప్ప బాధ్యతలు అప్పగిస్తాడు. గొప్ప బాధ్యతలు చేపట్టినా చిన్న విషయాలను నిర్లక్ష్యం చేయకూడదు. ఉన్నత పదవిలోకి వచ్చినప్పుడు గర్విస్తే గర్వభంగం కాక తప్పదు. ధనవ్యామోహం గలవారు దురాశలలో పడిపోతారు.

నీ ఇష్టం వచ్చినట్లు బ్రతికి న్యాయపీఠమెదుట ఆయనను ఎలా సంధించగలవు? యేసు పేతురు ముఖంలోకి సూటిగా చూసినప్పుడు అతడు వలవల ఏడ్చాడు. తన రెండు చేతులతో ముఖం కప్పుకొని విలపించాడు. నీవు స్వార్థపరుడవైతే నీ తలపై కిరీటం ఉండదు. ఆయన ఎదుట తల కొట్టేసినట్లు అవుతుంది. అందుకే చెప్తున్నాను ఒకమీదట నీ జీవితంలోని ప్రతిరోజు ఆయనదే! ఆయన చేతుల్లోకి ఉన్నపాటున వ్రాలిపో. ఆయన నిన్ను విరగొట్టాలి, నలగొట్టాలి. ఆయన సంకల్పానికి అనుగుణంగా నిన్ను మలచుకుంటాడు. ఇంతే సంగతులు.దైవాశీస్సులు ఆమేన్.

క్రీస్తునందు భవదీయుడు - ఆరార్కె

# మనలో మాట....

ప్రియపాఠకులకు

పరమ రక్షకుడు, అద్వితీయ దేవుడు యేసుక్రీస్తు ప్రభువు శుభనామమున నవంబరు నెల శుభాకాంక్షలు మీకు రోమా 8.37తో తెలియజేస్తున్నాను. **'అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము.'**

స్పందన ఆధ్యాత్మిక పత్రికతో – మీ గృహాల్లోనికి, మీ జీవితాల్లోనికి దేవుని వాక్యంతో మిమ్మును దర్శించే ఈ అవకాశం కోసం ఎల్లప్పుడూ సంతోషిస్తూ, దేవుని స్తోత్రాలు సమర్పిస్తుంటాను.

వాక్యంలో చదువుకున్నట్టు **అత్యధిక విజయానికి** మనం వారసులం. యేసు క్రీస్తు ప్రభువు రక్తములో తమ పాపాలను పరిహరించుకున్న ప్రతి ఒక్కరూ దేవుని నామ మహిమ కోసం ఈ లోకంలో తలగా ఉంటారు, పైవారుగా ఉంటారు, వారు చేసే ప్రతి పని దీవించబడుతుంది, ఆశీర్వదించబడుతుంది. నమ్ముట నీవలననైతే నమ్ము వానికి సమస్తమూ సాధ్యమని ప్రభువు పదే, పదే సెలవిచ్చారు.

అయితే చాలా సార్లు మన ఆశీర్వాదాన్ని మనమే దొంగిలించుకున్నట్టు ఉంటున్నాము. కారణం చాలా మంది దేవుని భాగాన్ని దేవునికి ఇయ్యక నష్టపోతుంటారు. దేవుడు అనేకమందిని దీవించిన తరువాత దేవునికివ్వాల్సిన భాగం ఎక్కువ మొత్తంలో కనబడి, అబ్బో ఇంత మొత్తం ఎలా ఇవ్వాలి? అనుకుంటారు, మనసొప్పదు. దేవునికివ్వకుండా దాచుకుంటారు, కాని ఏదో ఓ విధానంలో ఆ డబ్బును నష్టపోతుంటారు. చిట్ కంపెనీలు, ప్రైవేట్ బ్యాంకులు దివాలా తీసి నష్టపోయిన పిసినారి విశ్వాసులు చాలా మంది ఉన్నారు. చాలా మంది దేవునికివ్వకుండా కూడ బెట్టి లక్షలరూపాయల్లో హాస్పటల్ బిల్లుకు డబ్బంతా వెచ్చించి ఈ లోకాన్ని ముగిస్తూ ఉంటారు. భయభ్రాంతులను చేయాలని ఉద్దేశం కాదు గాని వాస్తవాన్ని గుర్తించి మసలుకోవాలి.

దైవజనులు కొందరు ఆదివారం ఆరాధనలో ఈ మాట ఉపయోగించటం చాలా సంతోషాన్ని కలిగిస్తుంది. 'ఇప్పుడు మన కానుకలతో ప్రభువును ఆరాధిస్తాము' అవును మన డబ్బును, ఆస్తిని దేవుని సేవలో వినియోగించటం ఆరాధనలో ఓ భాగం.

గతంలో నేనోసారి మా పాఠకులకు జ్ఞాపకం చేశాను. విత్తువాని ఉపమానంలో దారి ప్రక్కన పడిన విత్తనాలు ఆకాశపక్షులు తినివేశాయి. సైతానువాటిని ఫలించకుండా చేశాడు. కారణం, అవి సరైన నేలను పడలేదు. ఇదే సత్యాన్ని మన ఆర్థిక విషయాలకు కూడా అన్వయించుకోవచ్చు, సరైన నేలను పడని విత్తనం ఎలా ఫలించదో, నీకు ఫలాలను, పంటను ఎలా ఇవ్వదో – దేవుని వాక్యానికి అణుగుణంగా లేకుండా మనం దేవుని సేవకు ఇచ్చినా దాని ద్వారా ఫలితాన్ని పొందలేకపోవచ్చు!

మార్కు 12 అధ్యాయంలో ప్రభువువారు కానుకలు వేయటం చూస్తున్నారు, ఆయన చూడటం మాత్రమే గాక శిష్యులను కూడా చూడమన్నారు. ఎందుకు? మన జీవితాలు మన డబ్బుతో ముడివేయబడినవి. డబ్బును మనం ఎలా వినియోగిస్తాము, డబ్బు విషయంలో మన దృక్పదం ఏమిటి? అనే విషయాలు మనల్ని గురించి చాలా విషయాలు చెబుతాయి. మనల్ని మనం పరీక్షించు కోవాలి, ప్రశ్నించుకోవాలి. "దేవునికంటే ఎక్కువగా నేను డబ్బు మీద నమ్మకముంచుతున్నానా? దేవుని వాగ్ధానాల కంటే డబ్బు మీద నేను ఎక్కువ ఆధారపడుతున్నానా? దేవుడుండాల్సిన స్థానంలో డబ్బు ఉంటే, నీకు ధనమే ఓ విగ్రహం! ధనవంతులే కాదు పేదవారు కూడా జీవితంలో డబ్బు స్థానమేంటో జాగ్రత్త వహించాలి. దేవుని కంటే ధనాన్ని ఎక్కువ ప్రేమిస్తే దేవునికివ్వలేము.

దేవునికిచ్చే విషయంలో మా పాఠకులు దేవుని వాక్య ప్రమాణాలు పాటించేవారుగా ఉందురు గాక!

దైవాశీస్సులు.

ప్రభువు సేవలో మీ సోదరుడు – **దేవ**

# క్రిస్మసు వచ్చేస్తోంది ......



హలో డియర్ రీడర్స్,

2010 అప్పుడే నవంబరు నెలకు వచ్చేశాం! రోజులు త్వరగా గడిచి పోతున్నాయ్ కదూ! విజయవాడ నగరానికి సమీపంలో ఉన్న లెప్రసీ కాలనీలో దానియేలు అనే సోదరుడు ఆ మధ్యకనిపించాడు. 'అయ్యా, ప్రతి సం॥ ఇచ్చినట్టు ఈ సం॥ కూడా మాకు బట్టలూ, బియ్యం, నూనె ఇస్తారా?' అడిగాడు. ఓహో, క్రిస్మసు వస్తోంది కదా అనే విషయం నాకు గుర్తొచ్చింది. 'తప్పకుండా, వస్తాము చేయగలిగినంత సాయం చేస్తాము' అన్నాను.



ప్రియ పాఠకులారా, దేవుని సేవలో మీరు మా జతపనివారు. అనేక కార్యక్రమాలు దేవుని మహిమార్థం చేయటానికి ఆర్థికంగా మీరు చేయూతనిస్తున్నారు. ప్రతి సం॥ క్రిస్మసు సమయంలో ఈ మంచి పని చేయటానికి ప్రభువు కృప చూపుతున్నారు. 2010లో ప్రతి నెలా ఈలాంటి సేవను కలిగియుండాలని ఆశించాము గాని కొన్ని నెలలు చేయలేకపోయాము.

రోడ్డు ప్రక్కన చలిరోజుల్లో కనీసం కప్పుకోటానికి దుప్పటి కూడా లేకుండా కాళ్లు కడుపులోనికి ముడుచుకుని ఆకలితో పడుకున్న అనేక మంది అభాగ్యులను గుర్తించి వారికి ఈ సాయం చేస్తుంటాము. బంగారు భవితగల్ల చిన్న వయసులో ఉన్న యువకులు ఇంటి నుండి పారిపోయి, చదువును పాడు చేసుకుని, మత్తు కలిగించే అనేక విషయాలకులోనై రోడ్డు మీద అలా పడి వుంటారు. అనేక మంది వృద్ధులు కూడా దీన స్థితిలో ఉంటారు. జీవనోపాధికోసం అడుక్కునే వారు కాదు, బాగా బతికి పాడైపోయిన బతుకులు చాలా మంది ఈ దీనస్థితిలో ఉన్నారు.



ప్రార్థన చేతాం! ఈ సం॥ కూడా ప్రభువు సాయం చేసిన కొలది ఈ సేవను కలిగియుంటాము.

మా పాఠకుల్లో ప్రతి ఒక్కరూ కొన్ని దుప్పట్లు, కొన్ని భోజనం పాకెట్లు కోసం ఆర్థికంగా సహకరించటానికి ప్రయత్నించండి. ప్రభువును అడగండి, ప్రభువు సెలవిచ్చిన ప్రకారం సేవలో ముందుకు కొనసాగుదాం!

ఒక్కో దుప్పటి సుమారు. రు.100 అవుతుంది. మంచి భోజనం ప్యాకెట్టు కోసం సుమారు. రు. 50 ఖర్చవుతుందని అంచనా. ప్రార్థించండి! సహకరించండి!!

'దీనులైన వీరికి మనం సేవ చేస్తే ప్రభువుకు చేసినట్టే' కదా!

**స్పందన, ఇయస్ఐ హాస్పటల్ రోడ్, గుణదల, విజయవాడ 520004**

**ఫోన్ 0866 -2456547, సెల్ 9490113300**



### నవ్వుకుందాం! ఆధ్యాత్మిక పాఠాన్ని నేర్చుకుందాం!!

ఒకానొక విశ్వాసి పరలోకానికి వెళ్లాడు. పరలోకపు ద్వారం దగ్గర భక్త పేతురు అతణ్ని ఆహ్వానించాడు. బంగారు వీధుల్లో, పెద్ద పెద్ద భవనాలు దాటుకుంటూ వెడుతున్నారు. ఇవన్నీ చూస్తోన్న విశ్వాసి సంతోషానికి అవధులు లేవు. చివరకు ఓ చిన్న ఇంటి ముందు వారు ఆగారు, 'రండి, మీరుండబోయే నివాసం ఇదే' అన్నాడు పేతురు గారు. 'అయ్యా, ఇన్ని పెద్ద, పెద్ద భవనాలుండగా ఈ చిన్న నివాసం నాకిచ్చారేంటి?' అన్నాడా విశ్వాసి. 'సోదరా, మీరు భూమిమీద ఉండగా మీరు దేవుని కిచ్చిన డబ్బుతో ఈ మాత్రం నివాసమే మీకోసం తయారు చేయగలిగాం' అన్నాడు పేతురు భక్తుడు.

-------

నవ్వుకుంటున్నారు కదూ!

ప్రియపాఠకులారా, మనం దేవునికిచ్చే డబ్బు పరలోకంలో మన మూలధనమౌతుందని ఎన్నడూ మరువకూడదు.

## ఈ మాసపు ప్రసంగం



- ఆచార్య ఆరార్కే




# దేవునికెంత ఇవ్వాలి?

మోషే కాలానికి ముందు ఇశ్రాయేలు ప్రజలు ఎలా యిచ్చేవారు? దశమభాగాలు యిచ్చేవారా?

ఆదికాండం 14:20లో అబ్రాహాము స్వయంగా మెల్కీసెదికుకు దశమభాగాలు చెల్లించాడు. ఆదికాండం 28:20లో యాకోబు దేవుడికి దశమభాగమిచ్చాడు. మోషేకు ముందే దశమభాగం యివ్వడం వాడుకే.

దశమభాగం అనాది నుంచీ వుంది గనుక యిది మోషే ధర్మశాస్త్రాన్ని మించిన ఆజ్ఞ. అంచేత నాడూ నేడూ దశమభాగాలు అవసరం. తప్పని సరి అనేవాదం కొందరు లేవదీశారు. జాగ్రత్తగా ఈ విషయం పరిశీలించండి.

అబ్రాహాము ఎన్నిసార్లు దశమభాగం చెల్లించాడు. జీవిత మంతటిలో ఒక్కసారే యిచ్చాడు. ఆ తరువాత వాడుకగా దశమ భాగమిచ్చాడని చెప్పబడలేదు. యాకోబు కూడా ఒకే ఒక్కసారి దశమభాగం చెల్లించాడు. ఈ యిద్దరి విషయంలోనే దశమభాగం ప్రసక్తి వచ్చింది.

కయీను, హెబేలు చేసిన అర్పణలు మొదలుకొని మోషే వరకూ ఎన్నెన్నో అర్పించారు, కాని అబ్రహాము, యాకోబులు మాత్రమే దశమ భాగమిచ్చారని రాయబడింది. అంతేగాని, సర్వలోకానికి అని చెప్పి దశమభాగ నిబంధన విధించబడి ఉండలేదు.

ఆదికాండం 41, 47 అధ్యాయాలు పరిశోధించండి. దేవుడు యివ్వండనే చెబుతున్నాడు. యేసేపు ఫరోకు కలభావం వివరిస్తూ యిచ్చిన సలహా – దేశమంతటా పంటలో అయిదో భాగం ప్రభుత్వానికి యివ్వాలి. నాలుగు భాగాలు వుంచుకోవచ్చు. అంటే ప్రజలు ఎంత శాతం ఇచ్చినట్టు? 20 శాతం గదా! అయితే యిది పన్ను. ప్రజల అక్కరలు తీర్చేటందుకు ప్రభుత్వానికి ప్రజలు చెల్లించవలసిన పన్ను ఎంతో శాసనం చేయబడింది. మోషేకు ముందు నిర్దేశించబడిన విధానం యిదొక్కటే కనిపిస్తుంది. మిగతా అర్పణలన్నీ స్వచ్ఛందంగా యివ్వబడినవే.

అయితే మోషేనుండి యేసుక్రీస్తు వరకూ దాతృత్వ ప్రమాణాలు ఎలా పరిణతి చెందిందీ మనం గమనించాలి. లేవీ, ద్వితీయోపదేశ



కాండాలలో, మలాకీలో దాతృత్వం గురించి ఏం చెప్పబడింది?

1) భూ ధాన్యాలలో, వృక్షఫలాల్లో, ఫలసాయమంతటిలో దశమభాగం యెహోవా సొమ్ము. అది యెహోవాకు ప్రతిష్ఠితం. అలాగే గొడ్డు, గోదా వగైరాలన్నింటిలో దశమాంశం యెహోవాదే.

2) దేవుడేర్పరచిన స్థలానికే బల్యర్పణలు దశమభాగాలు తేవాలి. స్వేచ్ఛార్పణలు ప్రతిష్ఠితార్పణలు తేవాలి. మొక్కుబళ్ళు చెల్లించాలి. మందలో తొలిచూలును అర్పించాలి.

3) సంవత్సరాంతంలో పంటలో దశమ భాగం ప్రత్యేకించాలి. దూరాభారం ప్రయాణం చేయలేని వారు తమ అర్పణ ద్రవ్యాన్ని డబ్బుకింద (వెండి) మార్చి, తెచ్చి యివ్వవచ్చు.

4) మూడు సంవత్సరాల కొకసారి ప్రత్యేకంగా పంటలో పదోవంతు తీసిపెట్టాలి. లేవీయుల పోషణకు - బీదసాదలకు ఈ అర్పణ వినియోగమవుతుంది.

ఈ విధంగా వారు మూడు పర్యాయాలు యిస్తూ వుంటాలి. రెండుసార్లేమో దశమభాగాలు. మూడోసారి దశమభాగంలో మూడోవంతు యిచ్చారు. ఇది పాత నిబంధనలోని దాతృత్వ క్రమం. దశమ భాగం స్వేచ్ఛార్పణల కిందికి రాదు. పదోవంతు విధించబడిన పన్నులాంటిది.

ఈ సందర్భంలో మలాకీ 3:10 మననం చేసుకోవాలి. ''పదో భాగమంతా నా మందిర నిధిలోకి తీసుకురండి. నా మందిరంలో ఆహారం ఉండేటట్లు చూడాలి. "మందిర నిధికి దశమభాగాలన్నీ తేవాలని ఆజ్ఞ. అంటే మీ పన్ను చెల్లించండి అని అర్థం. ఈజిప్టులో యోసేపు పర్యవేక్షణలో 20శాతం పన్ను ప్రజలపై విధించబడింది. ధర్మశాస్త్రంలో దేవుడు 23 శాతం విధించాడు.

అయితే దాతృత్వం దశమ భాగాన్ని మించింది. రాబడి అంతటిలో ప్రథమఫలం. ఆస్థిలో భాగం యివ్వాలి. ఇది స్వచ్ఛందంగా యిచ్చే అర్పణ. దేవుని మహిమ పరచే ఉద్దేశంతో ఇవ్వాలి. వారి దాతృత్వ పరిమాణాలలో దేవుడు వారిని ఆశీర్వదిస్తాడు. వెదజల్లితే అభివృద్ధి. తక్కువ యిచ్చే వారికి లేమి. ఔదార్యం వల్ల వృద్ధి. నీళ్ళు పోసిన కొద్దీ, కుండీ నిండుతూ వుంటుంది. డబ్బు కూడబెడితే అది నశిస్తుంది. దేవుని కోసం వెదజల్లితే అది అభివృద్ధి.

ప్రతిష్టార్పణ మన:పూర్వకంగా నమర్పించాలి. ఎంత ఇవ్వాలి. ఎప్పుడివ్వాలి అని దేవుడు చెప్పడు. హృదయంలో కలిగే స్వచ్ఛంద నిర్ణయం చొప్పున అబ్రహామిచ్చాడు. హెబేలు యిచ్చాడు. నోవహు యిచ్చాడు. ఇచ్చేదేదో మన:పూర్వకంగా యివ్వాలి.

మోషే కాలంలో ప్రజలెలా యిచ్చారు? బుద్ధి పుట్టిన ప్రతివాడూ, మనస్సులో కలిగిన స్వచ్ఛందమైన తీర్మానాన్ని అనుసరించి యిచ్చాడు. బంగారు, వెండి, మొదలైన వస్తువులు తెచ్చి యిచ్చారు. కావలిసిందానికంటే బహు విస్తారంగా తెచ్చారు.'' యికచాలు, ఆపండి అనేదాకా ధారాళంగా తెస్తూనే వున్నారు. ఈ రోజున కూడా ప్రజలు అలానే యివ్వాలి. దాతృత్వంలో వుజ్జీవం రావాలని నా ప్రార్థన. దేవుడి కోసం స్వచ్ఛందంగా తెచ్చిన ప్రేమకానుకలు అమూల్యమైనవి. గనుక దశమ భాగం దాతృత్వం కాదు. అది పన్ను. కట్టి తీరాల్సిందే. స్వచ్ఛందం కాదు.

క్రొత్త నిబంధన వెలుగులో చూస్తే, పౌలు మాటలలో, "పన్ను చెల్లించండి. ఎగగొట్టకండి. ఎవనికి పన్నో వానికి పన్ను; ఎవనికి సుంకమో వానికి సుంకం చెల్లించండి. అందరికి వారి వారి రుణాలు తీర్చండి. ఆ తరువాత మీరు స్వచ్ఛందంగా దేవునికి ప్రేమ కానుకలు తెండి."

దావీదు ఏమన్నాడు? ''వెల యివ్వక నేను తీసుకున్న దానిని నా దేవుడైన యెహోవాకు యివ్వలేను'' దాతృత్వం త్యాగశీలాన్ని వ్యక్తం చేస్తుంది.

ఇవ్వండి, దేవుడు మీకిస్తాడు. మీకెంత కావాలో దృష్టిలో వుంచుకొని మరీ యివ్వండి. దాతృత్వానికి ఫలితం భౌతిక ఆధ్యాత్మిక ఆశీర్వాదాలు. మన జీవిత ఫలాలను బట్టే మన నాణ్యత బయలు పడుతుంది. విశ్వాసమనేది క్రియలలోనే సజీవమై రాణిస్తుంది. దాతృత్వపు కృప హృదయసంబంధి. సంతోషంతో యిచ్చే వారిని దేవుడు ప్రేమిస్తాడు.

ఎడతెగని దాతృత్వం క్రైస్తవం ఆర్థిక ఆరోగ్యానికి జీవగర్ర. పాత నిబంధన లోని ఆర్థిక సూత్రాలను క్రొత్తనిబంధనలో గూడా దేవుడు కృపాసహితంగా రూపొందించాడు. ఇవ్వండి - యివ్వండి-యివ్వండి. దైవాశీస్సులు

## జీవిత సత్యాలు



డా॥ దేవ

# దేవునికి ఇవ్వాలి

నవంబరు నెలలో చాలా సంఘాలలో హార్వెస్ట్ ఫెస్టివల్స్‌ను జరుపుకుంటారు. దేవుని బిడ్డల దాతృత్వాన్ని గురించి వాక్యంలో దాదాపుగా 10 విషయాలు మనం ధ్యానిద్దాం!

1) మత్తయి 6.2 **'కావున నీవు ధర్మము చేయునపుడు (ఇచ్చేటపుడు)**.... గమనించాలి, మనం ఇచ్చేవారముగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు. 'ఇస్తే' అని లేదు, 'ఇచ్చేటపుడు, ధర్మము చేయునపుడు..'. అనే మాటలు గుర్తిస్తే.. క్రైస్తవ విశ్వాసులలో ఇవ్వటం అనేది తప్పక ఉండాల్సిన లక్షణం. కొందరంటారు - పాతనిబంధన ప్రకారం అయితే తప్పక ఇవ్వాలి గాని కొత్తనిబంధన ప్రకారం మనం ఇవ్వాలంటే ఇవ్వొచ్చు లేదంటే లేదు అంటారు. ఇది ప్రభువు వారి బోధ కాదు. ఆయన అనుచరులు ఇచ్చేవారుగా, దాతృత్వంలో అందెవేసిన చేయిగా ఉండాలని దేవుని కోరిక. దేవుని సేవకు మీరు ధారాళంగా దాతృత్వ లక్షణాన్ని కలిగివున్నారా?

2) సరైన విషయాలకు ఇవ్వాలని ప్రభువు కోరిక. మనుష్యుల పొగడ్తల కోసం మనం ఇచ్చేవారుగా ఉండకూడదని శిష్యులకు ప్రభువు నేర్పించారు. మత్తయి 6.1 **'మనుష్యులకు కనబడాలని వారి ఎదుట మీ నీతికార్యాలు చేయకుండా జాగ్రత్త పడండి'** అన్నారు ప్రభువు. మనం ఇచ్చేటపుడు మన ఉద్దేశ్యాలేమిటో జాగ్రత్తగా పరీక్షించుకోవాలి. దేవుని మహిమకోసం, ఆయన పిల్లల క్షేమం కోసం, మంచి కోసం మనం ఇవ్వాలి. మన ఘనత, గౌరవాలకంటే మనల్ని దేవుడు మెచ్చుకునేట్లు జాగ్రత్త వహించాలి. దేవుని మెప్పుకోసం ఇస్తున్నారా? లేదా మనుష్యుల ఘనత కోసం దేవునికి ఇస్తున్నారా?

3) మన ప్రభువు మనం పేదవారికి ఇచ్చేవిషయంలో లేదా దయాగుణం కలిగి ఉండాలని బోధించారు. మత్తయి 6.2,3 - **మీరు ధర్మము చేయునపుడు....** పేద వారికి ఇచ్చేటపుడు....ఈ భాగంలో ప్రభువు ప్రత్యేకంగా ధర్మం చేయటం, దయాగుణాన్ని కలిగి ఉండటం, పేదలకు అవసరతలో ఉన్నవారికి ఇవ్వటం లాంటి విషయాలు ప్రస్తావించారు. అందుకే మన దయాగుణాన్ని కలిగియున్నామా?

4) ఇవ్వటం అనేది పరలోక తండ్రి చూస్తాడు కాబట్టి ఇవ్వాలి. మత్తయి 6.3,4 **రహస్యమందు చూచే నీ పరమ తండ్రి నీకు ప్రతిఫలమిస్తాడు.** మనం ఇవ్వటం వలన దేవుని సేవలో ఆర్థిక స్థితిని మెరుగు పరుస్తున్నాము. మనం కృతజ్ఞతతో ఇచ్చేది పరలోకపు తండ్రికే ఇస్తున్నాము. కనుక మనం 'దేవునికి ఇస్తున్నాము' అన్నట్లు ఇవ్వాలి, ఆయన్ను సంతోషపరచటానికి ఇవ్వాలి. నీవిచ్చేది ప్రభువు చూస్తున్నాడు అని నీవు గుర్తిస్తున్నావా?



5) క్రైస్తవ విశ్వాసులు దేవుని సేవలో, దేవుని మందిరంలో మన కానుకలతో ప్రభువును ఆరాధించాలి. ఇంతకు ముందు మనం చదువుకున్న విషయానికి కొనసాగింపుగా మనం గమనిస్తే 1 కొరింథి 16.2 భక్త పౌలంటున్నాడు – **ప్రతి ఆదివారమున మీలో ప్రతి వాడును తాను వర్ధిల్లిన కొలది తనయొద్ద కొంత సొమ్ము నిలువచేయువలెను.** ఆదివారం ఆరాధనలో భాగంగా కొంత సొమ్ము నిలువచేయాలి. కనుక ఆదివారం కేవలం మన మాటలు, ప్రార్ధన, స్తుతిస్తోత్రాలు, దేవుని సన్నిధిలో మనం, మన కుటుంబం కనబడి ఆరాధించటంతో పాటు దేవునికి మన కానుకలు ఇవ్వటం ఆరాధనలో భాగమని గమనిస్తున్నావా? సమృద్ధిగా ఇవ్వటంతో కూడా ప్రభువును ఆరాధిస్తున్నావా?

6) దేవుని ఆజ్ఞలకు అనుగుణంగా మనం ఇవ్వాలి. చాలా మంది దశమ భాగం అనే పాత నిబంధన ఆజ్ఞ, కొత్త నిబంధన ప్రకారం మనం ఇవ్వాలి అని అంటారు. 2 కొరింథి 8.9 ప్రకారం **– మన ప్రభువైన యేసు క్రీస్తు కృపను ఎరుగుదురు కదా, ఆయన ధనవంతుడైయుండి మీ కోసం దరిద్రుడయ్యాడు.** మన దరిద్రతను ఆయన తీసుకుని మనల్ను ధనవంతులుగా చేయటానికి. మనం దేవునికి ఎలా ఇవ్వాలి అనే దానికి కొలమానం – ప్రభువు తనను తానే మన కోసం సమర్పించుకున్నాడు. దేవుని పిల్లల దాతృత్వం దశమ భాగంతో ప్రారంభమయి తమను తామే లేక తమకు కలిగనదంతా దేవునిదే అన్నట్టు దేవునికిచ్చివేసే ఆధ్యాత్మిక పరిపక్వతకు రావాలి. ప్రభువు ఆజ్ఞలు, ఆయన సమర్పణ మన దాతృత్వాన్ని సవాలు చేయాలి. నేను ఎంత చిన్న బాగం మిగుల్చుకోవాలి? అనే ప్రశ్న మనం వేసుకోవాలి. ప్రభువు ఇచ్చినట్టు మనం ఇచ్చేవారంగా వున్నామా? ఆయన ప్రశస్త సమర్పణను దృష్టిలో ఉంచుకుని ఇస్తున్నామా?

7. మన పరిమాణము కొలది దేవునికి కానుకలు మనం ఇవ్వాలని దేవుని వాక్యం బోధిస్తోంది. పౌలు భక్తుడు చాలా వివరంగా ఈ విషయాన్ని తెలియజేశాడు. 2 కొరింథి 8.12 – **మొదట ఒకడు సిద్దమనసు కలిగియుంటే శక్తికిమించి కాదు గాని కలిమికొలది ఇచ్చినది ప్రీతికరమగునును.** మరో విధంగా మనం అర్ధం చేసుకోవాలంటే దేవుడు మనకు ఏ పరిమాణంలో ఇచ్చాడో ఆ పరిమాణంలో మనం ఇవ్వాలి. 1 కొరింథి 16.2 'ప్రతి వాడును తాను వర్ధిల్లిన కొలది' అనే మాటను గమనించాలి. ప్రాముఖ్యమైన ప్రశ్న ప్రభువు నీకిచ్చినట్టు నీవు ప్రభువుకు ఇస్తున్నావా?

8. క్రైస్తవ విశ్వాసులు దేవునికి ఎంత ధారాళంగా ఇస్తే అంత ధారాళంగా దేవుని ఆశీర్వాదాలకు పాత్రులవుతారని దేవుని వాక్యం బోధిస్తుంది. ఇది మనకు కొంత ఆశ్చర్యం కలిగించినా మన ప్రభువు, భక్త పౌలు – మనం దేవునికి ఇవ్వటానికి, దేవుడు మనకు ఇవ్వటానికి సంబంధం ఉందన్న విషయాన్ని ధృడపరుస్తున్నారు. 2 కొరింథి 9. 6 – **కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంట కోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును.** ప్రభువు కూడా ఈ విషయాన్ని మత్తయి 6.4లో గుర్తుచేశారు, మనకు బోధించారు. మనకు రావలసిన ప్రతిఫలం మన పరలోకతండ్రివద్దనుండి వస్తుంది. ఎవరో ఇలా అన్నారు. "దేవునికివ్వాలి అనే ఆశ నీకుంటే, దేవునికివ్వటానికి కావలసిందానిని కూడా దేవుడే ప్రసాదిస్తాడు." నీవు కలిగివున్నదంతా దేవుని పనికి, దేవుని సేవకు వినియోగించ టానికే దేవుడు నీకిచ్చాడు అని నీవు గుర్తిస్తున్నావా?

9. క్రైస్తవ విశ్వాసులు ఇష్టపూర్వకంగా, స్వేచ్ఛగా దేవునివ్వాలని దేవుని వాక్యం బోధిస్తుంది. 2 కొరింథి 9.7 లో **సణుక్కోకుండా బలవంతంగా కాక ప్రతివాడు హృదయంలో తీర్మానం చేసుకున్న కొలది దేవునికి ఇవ్వాలి.** అయితే క్రైస్తవ విశ్వాసులు దేవునికి ఇవ్వడమనేది తప్పని సరి, ఆజ్ఞలాంటిది అంతే కాదు స్వచ్ఛంధం కూడా. అది దేవునికి అవసరమే, అయితే విశ్వాసి ఇష్టపూర్వకంగా ఇవ్వాల్సివుండి. దేవుని సేవకు నీవు ఇస్తున్నావంటే సంతోషంగా, ఇష్టపూర్వకంగా ఇస్తున్నావా? లేదా బలవంతంగా పళ్లబింకంతో ఇస్తున్నావా?

10. మనం సంతోషంగా దేవునికివ్వాలని దేవుని వాక్యం మనకు బోధిస్తుంది. సంతోషంగా ఇచ్చేవారిని దేవుడు ప్రేమిస్తాడు అని పౌలపోస్తలుడు అన్నాడు సంతోషంగా, బలవంతులముగా, ఇవ్వటంలో ఆనందించేవారంగా మనం ఉండాలని దేవుడు కోరుతున్నాడు. దేవుని సేవకు ఇచ్చేప్పుడు ఆనందంతో ఇస్తున్నావా? 'సంతోషంతో ఇచ్చేవారు' అని నిన్ను గురించి ఇతరులు చెప్పగలరా?

దైవాశీస్సులు.

శిక్షణ శిభిరం

ఆరార్కే

# విశ్వాస వీరులు

హెబ్రీ 11వ అధ్యాయంలోని విశ్వాసవీరుల జాబితా ఎంతో ఆకర్షణీయమైనది. ఈ అధ్యాయం చదివితే దేవుడు లేడని ఏ మూర్ఖుడూ చెప్పడు. ఈ రోజున మనకు వెలుగు, నడుపుదల ఈ అధ్యాయంలో పుష్కలంగా లభిస్తుంది. విశ్వాసం అంటే గట్టి నిశ్చయత, నమ్మకం, సాహసం! ఆధ్మాత్మిక పరాక్రమం. నిరీక్షణాత్మకమైన నిశ్చయత విశ్వాసంలో నిక్షిప్తమై ఉంది. చిన్నబిడ్డ తండ్రి చెప్పిందల్లా నమ్ముతుంది. అది అసలైన ప్రాధమిక విశ్వాసం. దేవుణ్ణి, ఆయన వ్యక్తిత్వాన్ని ఆయన కార్యక్రమాలను నమ్మాలంటే విశ్వాసం. నిరీక్షణా సాఫల్యం విశ్వాసం. ప్రాచీన భక్తులు విశ్వాసం వల్ల ఆదర్శసాక్షులయ్యారు. ప్రపంచం దేవుని వాక్యం వల్ల నిర్మాణమైనదని, దృశ్యజగత్తును ఉనికిలోకి తెచ్చింది అదృశ్యమైన దైవశక్తి అనే వాస్తవం మన విశ్వాసానికి పునాది.

**విశ్వాస విజయాలు**

హెబేలు విశ్వాసం యేసుక్రీస్తు గొర్రెపిల్లను చూపింది. బల్యర్పణ అనే సార్వత్రిక సత్య సందర్శనం హెబేలుకు విశ్వాసం ద్వారానే ప్రాప్తించింది. మరి హానోకు విశ్వాసమెలాంటిది? విశ్వాసికి రెండో మరణం లేదనే వాస్తవాన్ని అతడు అనుభవపూర్వకంగా నేర్చుకున్నాడు. క్రీస్తునందలి అమర్త్యత హానోకు విశ్వాసదర్శనం. నోవహు విశ్వాసం అతణ్ని సకుటుంబంగా జలప్రళయం నుండి రక్షించింది. ఇక అబ్రహాము సంగతి అతడు విశ్వాసులకు తండ్రి. వృద్ధ దంపతులు, దేవుని వాగ్దానపుత్రుడు. అబ్రహాము మృతతుల్యుడైన వృద్ధుడు. ఆయన భార్య గర్భం మృతం. కాని తను 'పుత్రోదయాన్ని' దేవుని మీద ఆధారపడి నమ్మాడు. తన కుమారుణ్ణి బలి ఇవ్వడానికి వెనుదీయలేదు. తన కుమారుడి పునరుత్థానాన్ని నమ్మటం అతని విశ్వాసవిజయం. అయితే అబ్రహాము దేవునికి అంకితమైపోయాడు. మనసా వాచా దేవునికి పూర్తిగా లోబడిన విశ్వాసి. అతడు చాలారోజులు బతికాడు. తన గతాన్ని, బంధుమిత్రాదులను, తన సంస్కృతిని వెనుక విడిచిపెట్టి దేవుడు వెళ్ళమన్న చోటికి, దేవుడు నడిపించే చోటికి తరలివెళ్ళాడు. దేవుడు వాగ్దానం చేసిన కనాను స్వాస్థ్యాన్ని విశ్వాసనేత్రలతో ముందుగానే చూచిన



మహావిశ్వాసి. పునాదులు గల పట్టణం కోసం ఎదురుచూచింది అతని విశ్వాసదృష్టి. దేవుడు నిర్మాణకుడై శిల్పిగా నిర్మించిన పరలోక పట్టణాన్ని చూడగలిగినంత విశ్వాసం అబ్రహాము కుంది. పరలోక పట్టణ బంగారు గుమ్మాలు, ప్రకటన చిత్తరువును ఎప్పుడో అబ్రహాము చూచాడు. హెబ్రీ 11:13 లో విశ్వాసనేత్రం ఎంతదూరం చూడగలదో చెప్పబడింది. క్రొత్త నిబంధన యుగంలో విశ్వాసులందరూ ప్రతి ఒక్కరూ అదృశ్య "హీరో" అబ్రహాము ప్రభృతులంతా మనవంటి స్వభావం గల నీతిమంతులే గదా!

## ధృవతారలు

ఆయన మన దేవుడై ఉండడానికి సిగ్గుపడలేదు. ప్రతివిశ్వాసికి యేసు ఏకైక రక్షకుడు. యేసు తండ్రిదేవుడు నీ దేవుడు నా దేవుడు! ఇస్సాకు సౌశీల్యం వ్యక్తిత్వం ఎంతో ఆకర్షణీయమైనవి. యాకోబును దేవుడు దెబ్బకొట్టి ఆశీర్వదించాడు. దేవుడు "నేను యాకోబు దేవుణ్ణి" అని చెప్పడానికి సిగ్గుపడలేదు. మరి యోసేపో? అతని సౌశీల్యం యేసును ప్రతిఫలిస్తోందంటే అతడెంత గొప్ప విశ్వాసో గ్రహించండి. మోషే మరో ధృవతార! దాస్యదగ్గ ప్రజలైన తన వారితో సంయుక్త మయ్యాడు. ఫరోకు వారసుడవటానికి అవకాశమున్నా దాన్ని కాలదన్నివేసిన మహావిశ్వాసి. మోషే భయంతో పారిపోవటం కాదు దేవుడతణ్ని సేవాశిక్షణ కోసం మిద్యాను అరణ్యానికి వరిగెత్తించాడని గ్రహించాలి. ఈజిప్టును విడిచిపెట్టడం అతని సాహసోపేతమైన విశ్వాసం. మోషే మనలాంటి విశ్వాసం గల మనుష్యుడే! రూపాంతరపు కొండమీద శిఖరాగ్ర సమావేశంలో మోషే పాల్గొన్నాడు. యేసులాగా మహిమలో ప్రకాశించాడు. హెబ్రీ 11:31 విశ్వాసంలో ఎంత శక్తి ఉందో చూచారా! బీదవిధవరాలి కానుక విశ్వాస సహితమైనందున అది శక్తిభరితమైంది. మోషేలాగే రాహాబు దేవుని ప్రజలతో తనకు తాను సంయుక్తపరచుకున్నది. దేవునికి స్తోత్రం!

## రహస్యవీరులు

సంఘయుగ బలమైన విశ్వాసులదరూ వీరులు. అదృశ్య వీరులు. విశ్వాసవీరుల్ని మన మరచిపోగలమా? సంఘయుగమిది. ప్రతి విశ్వాసీ ఒక రహస్యవీరుడు. విశ్వాస విజయాలు మనకు కోకొల్లలు. లోకమును జయించిన విజయము మన విశ్వాసమే! విశ్వాసవీరులెందరో వారి పేర్లు మనకు తెలియవు. అట్టివారికి ఈ లోకము యోగ్యమైనది కాదు. ఇది అక్షర సత్యం. పూర్వం విశ్వాసులు రాజ్యలనే జయించారు. సింహాల నోళ్ళు మూశారు. అగ్నిజ్వాలలను ఆర్పేశారు. విశ్వాసం సాధించని అద్భుతమంటూ లేదు. ఇక్కడ హతసాక్షులైనా, అక్కడ పరలోకంలో వీరు మహిమ సాక్షులు. ఎన్నో శ్రమలు వారికి అధ్యాత్మిక పరిశ్రమలై పరిణమించాయి. అలనాటి మహాప్రవక్తలు పరలోక రాయబారులై సాక్ష్యమిచ్చారు. బాప్తీస్మకుడైన యోహాను చివరి ప్రవక్త. హతసాక్షి శ్రమపడే విశ్వాసం పరలోకంలో రాణిస్తుంది.

## ప్రచ్ఛన్న వీరులం

ఈ రోజున విశ్వాసులం మనం ప్రచ్ఛన్న వీరులం. విశ్వాసులారా మీ శౌర్యాన్ని ఇక్కడే ఇప్పుడే ప్రదర్శించాలని నగుబాట్లు కాకండి. మీ విశ్వాసశక్తి ప్రదర్శన కోసం కాదు. ప్రయోగం కోసం. మనం పావురము వలె నిష్కపటులం. పాముల వలే వివేకులం. అన్నిటిలో ప్రభువుకే మహిమ కలిగేటట్లు జీవించాలి. భ్రమపరిచే ఆత్మలకు బంధీలైపోకండి. ఈ రోజున దేవుని సంఘం విపరీతదోరణులలో పడి పోతుంది. ప్రదర్శనాత్మకమైన సాము గారడీలు చేస్తున్నది. మత్తయి 24:24 అబద్ధ ప్రవక్తలు వచ్చి సాధ్యమైతే ఏర్పరచ బడిన వారిని సైతం మోసపరచటానికి గొప్ప సూచక్రియలు మహత్కార్యాలు కనుబరుస్తారు. సైతానుకు అంత్యకాలం మూడింది. అందుకే మరీ పేట్రేగి పోతున్నాడు. ఏదేను తోటలోని ఆది సర్పం ఎన్నెన్నో పథకాలు రూపొందిస్తున్నది. ప్రాచీన బబులోను మిద్యావాదాన్ని ప్రచారం చేస్తోంది. అది మురికి దయ్యం. వీటిని విశ్వాసి ఎదిరించి విజేతలా నిలవాలి. ఈ యుగసంబంధిత దేవుడు సైతానే. విశ్వాసుల నీతిని కాదు వారి విశ్వాసాన్ని బలహీనపరుస్తాడు. అదే వాడి ప్రస్తుత కార్యక్రమం! ఈ దయ్యాలు యేసును పొగడుతూ, విశ్వాసులతో కలిసి మెలిసి ఆరాధనలోకి కూడా జొరబడతాయి. కాబట్టి విశ్వాసవీరుడా! జాగ్రత్త!! ఆమేన్!!!

ఆధ్యాత్మిక లోతులు

# విజయము పరీక్ష

- దండల

ఐదు రొట్టెలు రెండు చిన్న చేపలతో ఐదు వేల మంది పురుషులు మాత్రమే గాక స్త్రీలు, పిల్లలు కూడా పోషించబడ్డారు. ఈ విజయం వెంటనే ఓ పరీక్ష వచ్చింది. ప్రభువు ఎందుకు శిష్యులను బలవంతం చేశాడు?

ఇదే సంధర్భం యోహాను 6 అధ్యాయంలో కూడా మనం చదువుతాము. ప్రజలు యేసును ఏం చేయాలనుకున్నారో 15 వచనంలో మనం చదువుతాము. ప్రజలు బలవంతంగా ఆయన్ను రాజుగా చేయాలని కోరుకుంటున్నారు. దేవుని చిత్తము, దేవుని ఉద్దేశాలు కాని వాటికి శిష్యులు లోను కాకూడదని ప్రభువు వారి కోరిక. మనం కూడా దేవుని చిత్తానుసారమైన విషయాలనే చేయాలని తాపత్రయ పడాలి.

ప్రభువు నీటిమీద నడిచి రావటం శిష్యులను ఎలా ప్రభావితం చేసింది? (మత్తయి 14.26)

మొదటిది - వారు కలవర పడ్డారు, భయపడ్డారు. రెండు - ప్రభువు అని తెలియగానే చాలా తేలిక పడ్డారు, సంతోషించారు అంతకు మునుపు భయంలో ఉన్నారు కనుక ఇప్పుడు గొప్ప రిలీఫ్ వారికి దొరికింది. మూడు - ఆయన దేవుని కుమారుడు అని గుర్తించి ఆయనకు మ్రొక్కారు, ఆయన్ను ఆరాధించారు.

ఇప్పుడు పేతురు ప్రతి స్పందన చూస్తున్నాము. (వ. 28) విశ్వాసంతో చేసిన పనేనా? అని కొందరి సందేహం

నీటి మీద నడవటానికి 'ఆజ్ఞ' సెలవు, కోరుతున్నాడు. ప్రభువు, రమ్మన్నాడు కాబట్టి అది విశ్వాసంతో కూడిన పనే! అయితే ప్రభువు ఆజ్ఞను శిరసావహించటానికి లేదా కొనసాగించటానికి కావల్సినంత విశ్వాసం లేదా లోతైన విశ్వాసం, బలమైన విశ్వాసం పేతురు వద్ద లేదు. అయితే పేతురును మనం తప్పు పట్టకూడదు గాని ఈ సంఘటన ద్వారా ఓ విషయాన్ని తాను గ్రహించాడు. ప్రభువును వెంబడించే వారు సంపూర్ణంగా ఆయన మీద ఆధారపడాలి. వ. 14. వెంటనే **యేసు, ధైర్యము తెచ్చుకొనుడి. నేనే, భయపడకుడి.** వ.31. వెంటనే **యేసు చెయ్యిచాపి అతని పట్టుకొని, అల్పవిశ్వాసీ ఎందుకు సందేహించావు?** అని అతనితో చెప్పెను. 1 పేతురు 5. 4-10 వరకూ చదివి ధ్యానించండి.

**గాలి - అలలు**

పేతురు గాలిని చూచి భయపడి మునిగిపోసాగెను. వ. 30.



గాలి, అలలు దేనికి సాదృశ్యము? దేవునికి మన సోదరులకు వినయ, విదేయతలను తెలియజేస్తుంది. ఒక విషయాన్ని సీరియస్ గా తీసుకోవటం. జాగ్రత్త కలిగియుండటం. ప్రభువును గాక ఇతర విషయాలను చూడాలనే కోరికను తొలగించాలి. సంపూర్ణంగా ప్రభువు మీద, ఆయన ఆజ్ఞ, మాటల మీద ఆధారపడాలి. తన చుట్టూ ఉన్న పరిస్థితులను అంటే గాలిని, అలలను చూడటం గమనించటం పేతురు చేసిన తప్పు కాదు గాని తన స్వశక్తి మీద నీళ్లమీద నడుస్తున్నానని, తను ఒక్కడే ఉన్నాను అనుకోవటం పొరపాటు! ప్రభువును వెంబడించటానికి తీర్మానించుకున్న ప్రతి ఒక్కరూ ప్రభువు మీద ఆధారపడటానికి కావల్సిన వెల చెల్లించటానికి సిద్ధపడాలి. సందేహించ కూడదు. సందేహం వచ్చిందంటే భయము మన హృదయాలను ఆవరిస్తుంది. 2 తిమోతి 1.7 దేవుడు మనకు పిరికి తనము గల ఆత్మను ఇయ్యలేదు. శక్తియు, ప్రేమయు, ఇంద్రియ నిగ్రహముగల (స్వస్థబుద్ధిగల) ఆత్మనే ప్రసాదించాడు.

పేతురు అల్ప విశ్వాసి కావటానికి కారణాలేంటి? తను సందేహించాడు. భయపడ్డాడు. అంటే దేవుని మీద ఆధారపడే విశ్వాసాన్ని కోల్పోయాడు. తన దృష్టిని ప్రభువు మీదనుండి వేరే వైపుకు మరల్చాడు. క్షణకాలం తన స్వంత శక్తి వలన నీటి మీద నడుస్తున్నాను అనుకున్నాడేమో! అయితే తను చుట్టూ ఉన్న పరిస్థితులు బలమైనవి కనుక నిలబడలేకపోయాడు. గమనించాలి, ప్రభువు సెలవిచ్చినపుడు, ఆయన ఆజ్ఞాపించినపుడు దానిని ఎదుర్కొనే శక్తి, ఆయన చిత్తాన్ని జరిగించకుండా ఆపుచేసే శక్తి ఈ భూమి మీద ఎవ్వరికీ లేదు.

**అన్వయించుకుందాం!**

సందేహం, అనుమానం, భయం మనల్ను అల్ప విశ్వాసిగా చేస్తాయి. అల్ప విశ్వాసము, అవిశ్వాసము మనకు ఒరగబెట్టేదేమిటి?

**1)** దేవుడు చెప్పింది చేయగలనా? అనే అనుమానం తెచ్చిపెడుతుంది. రోమా 14.23 ప్రకారం విశ్వాసమూలము కానిది పాపము.

**2)** ప్రార్ధనా ప్రభావాన్ని, ప్రార్ధనా శక్తిని శంకించేట్టు చేస్తుంది.

యాకోబు 1.6 – 8.

**3)** సందేహించేట్టు, ద్విమనస్కులనుగా చేస్తుంది

యాకోబు 4.8

**4)** దేవునికంటే మనుష్యులకు భయపడేట్టు చేస్తుంది.

లూకా 12.4-5, మత్తయి 10. 8-31, యోహాను 9.22

**5)** మనకుకావలసినవాటిని దేవుడు దయచేయగలడు అనే విషయంలో అనుమానం కలిగించి, ప్రతిరోజూ బిక్కుబిక్కుమంటూ బ్రతికేట్టు చేస్తుంది.

మత్తయి 6.25-34, లూకా 12.22-34

దేవుని వాక్యాన్ని మనం జాగ్రత్తగా ధ్యానిస్తే అనేకమంది దేవుని వాక్యంలో ధైర్యపరచ బడ్డారు.

**1. అబ్రాహాము** (ఆదికాం. 15.1) – వారసుడు పుట్టడు అనే భయం

**2. హాగరు** (ఆదికాం. 21.17) – కుమారుడు చనిపోతాడని భయం

**3. ఇస్సాకు** (ఆదికాం. 26.24) – ఫిలిష్తీయులతో భయం

**4. మోషే** (యెహోషువ. 31.8) – చూడని, తెలియని వాగ్దానదేశాన్ని గురించిన భయం

**5. యోసేపు** (మత్తయి 1.2)) – యేసు బాలుణ్ని హేరోదు చంపుతాడేమోనని భయం

**6. జకర్యా** (లూకా 1.13) – తనకు సందేశం తెచ్చిన దేవదూతను చూచి, ఆ సందేశం ప్రకారం తమ జీవితాల్లో ఎలా జరుగుతుందని భయం.

**7. మరియ** (లూకా 1.30) – "

**8. కాపరులు** (లూకా 2.10) – పరలోక సైన్యసమూహం, దేవదూతను చూచారు కాబట్టి భయం.

**9. సీమోను పేతురు** (లూకా 5.10) – తన పనిని విడిచి దేవుని పనికి వెళ్లాలంటే భయం

**10. యాయీరు.** (లూకా 8.50) – కుమార్తె బ్రతకదేమోనని భయం

**11. పౌలు** (అపోకా. 27.24) – ఏమౌతుందోనన్న భయం.

**12. యోహాను** (1.17) – మహిమాన్వితుడైన క్రీస్తు దర్శనం భయం.

భయాన్ని పారదోలుదాం! విశ్వాసాన్ని కలిగియుందాం! దైవాశీస్సులు.

## మహిళస్పందన



సహో.జాయ్ చెరియన్

# పరిశుద్ధమైనది

"పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి" మత్తయి 7:6
"పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి, మీ ముత్యములను పందుల యెదుట వేయకుడి. వేసినయెడల అవి యొకవేళ వాటిని కాళ్ళతో త్రొక్కి మీమీద పడి మిమ్మును చీల్చివేయును." మత్తయి 7:6

పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి, మీ ముత్యములు పందులు యెదుట వేయవద్దని యేసుప్రభువే ఆదేశించాడు. వేస్తే ఏమవుతుందంటే – పందులకు, కుక్కలకు వాటి విలువ తెలియదు. అవి పరిశుద్ధమైనవని గాని, విలువైనవని గాని తెలియదు. గనుక కాళ్ళతో త్రొక్కిపడవేస్తాయి. వేసిన వారి మీద పడి చీల్చివేస్తాయి. ప్రభువు చేయవద్దంటే చేయవద్దు. సత్యమును ఎప్పుడూ మూర్ఖులు, ముష్కరులు, దుర్మార్గుల ముందు వేసి దానిని అపవిత్రము చేయవద్దని అర్థము. విశ్వాసులు తెలివి కలిగి జ్ఞానముతో ప్రవర్తించాలి. మీరు తోడేళ్ళ మధ్య గొఱ్ఱెలవలె ఉన్నారు. గనుక పామువలె వివేకము కలిగి పావురమువలె నిష్కపటులుగా వుండాలి. దేవుని వాక్యము సత్యము. యేసుప్రభువు మార్గము, సత్యము, జీవమయియున్నాడు. ఆయన సెలవిచ్చిన మాటలు అమూల్యమైనవి. సువార్త ప్రకటించేటప్పుడు జ్ఞానముతో తెలివి కలిగి పరిశుద్ధాత్మ సహాయముతో మాట్లాడాలి. ఎవరితో మాట్లాడుతున్నావు, ఏమి మాట్లాడుతున్నావో తెలివితో ప్రవర్తించాలి. మూర్ఖులు, ముష్కరులకు సువార్త చెబితే వారు దానిని అంగీకరించరు సరికదా నిన్ను చీల్చివేస్తారు. అందుకే దేవుని సేవ చేయలన్నా, సువార్త ప్రకటించాలన్నా యేసుప్రభువు పాదాల యొద్ద కనిపెట్టి ప్రార్థించి పరిశుద్ధాత్మశక్తి పొందుకోవాలి. యేసుప్రభువును రాజైన హేరోదు ఎన్ని ప్రశ్నలు అడిగినా ఒక్క మాటకు జవాబు చెప్పలేదు. లూకా 23:9. పిలాతు యేసుప్రభువును సత్యమంటే ఏమిటని ప్రశ్నించినను ప్రభువు జవాబివ్వలేదు. (యోహాను 18:38). పరిశుద్ధమైన దేవుని వాక్యము మూర్ఖుల యెదుట వివరించడానికి యిష్టపడక ప్రభువు మౌనంగా ఉన్నాడేమో!

సాతాను బంధకములలో ఉండేవారికి, మూర్ఖులకు నీవు దేవుని వాక్యము అందిస్తే వారు అర్థము చేసికోరు. నిన్ను గాయపరుస్తారు. అటువంటి కఠినులకు ముష్కరులకు వాక్యము అందించాలంటే మొదట వారి పేరు పెట్టి కన్నీటితో మోకరించి



ప్రార్థించినపుడు వారిలో ఉన్న అపవాది క్రియలు వదిలి స్వస్థచిత్తులయిన తరువాత వాక్యము అందిస్తే అప్పుడు వారు రక్షించబడతారు. ప్రార్థన లేకుండా, పరిశుద్ధాత్మ సహాయం లేకుండా సేవ అనే పేరుతో బయలుదేరి దేవుని వాక్యము ప్రకటిస్తే ఏ రక్షణ కార్యము జరుగదు. ఎవ్వరూ మారుమనస్సు పొందరు. పరిశుద్ధమైన విలువైన దేవుని వాక్యమును వారు కాళ్ళతో త్రొక్కివేసి నీమీద పడి నిన్ను చీల్చివేస్తారు జాగ్రత్త! అన్యులకు దేవుని వాక్యము అందించేటప్పుడు జ్ఞానము కలిగియుండాలి. కొంతమంది మా దేవుడు నిజమైన దేవుడు, మీ దేవుడు నిజమైన దేవుడు కాదు అంటారు. మా దేవుడు, మీ దేవుడు ఏమిటి? యేసుప్రభువు సర్వలోకమునకు రక్షకుడు. సర్వమానవాళి పాప పరిహారార్థము సిలువ మరణము పొందాడు. ఆయనే జగద్రక్షకుడు. ప్రతి మోకాలు ఆయన నామములో వంగాల్సిందే. ప్రతి నాలుక ఆయన నామమును మహిమ పరచాలి గాని అన్యులతో మాట్లాడేటప్పుడు వారి ఆచారములు, సంప్రదాయములు, వంశపారంపర్యముగా వచ్చే వారి సంస్కృతులను, నమ్మకమును కించపరచకుండా వారు దేవుళ్ళుగా నమ్మినవారిని దూషించకుండా తెలివిగా ప్రవర్తించాలి. యేసుప్రభువు జగద్రక్షకుడు అని చెప్పాలి గాని బలవంతము చేయకూడదు. రక్షణ యెహోవా ఆధీనము. ప్రార్థన చేస్తే పరిశుద్ధాత్ముడు వారిలో కార్యము జరిగిస్తాడు. యేసు ప్రభువు మహిమ కార్యములు చూచి రక్షింపబడతారు. ప్రార్థన చేసి తెలివి కలిగి ప్రవర్తించాలి. పరిశుద్ధమైనవి కుక్కలకు పెట్టవద్దని ప్రభువు ఆదేశము. యేసుప్రభువును సొంత రక్షకుడిగా అంగీకరించని వారికి ప్రభువు బల్లలో పాలు ఉండదు.

యూదులు దేవుని ప్రజలు ప్రత్యేకింపబడిన జనాంగము. పరిశుద్ధమైన ప్రజలు. కుక్కలు, పందులు, యూదులకు హేయమైన జంతువులు. నిషేధింపబడినవి. పరిశుద్ధగ్రంథములో అన్యజనులను కొన్నిచోట్ల కుక్కలతో పోల్చినట్లు చూస్తాము. యేసుప్రభువు – “పిల్లల రొట్టెముక్క కుక్కపిల్లలకు వేయుట యుక్తము కాదని” కానాను స్త్రీతో అంటాడు. దేవుని ఆజ్ఞలు, ఆయన వాక్యము, ఆయన పరిశుద్ధుడు, బల్లలో పాలు పంపులు అందరికి కాదు. యేసుక్రీస్తును స్వరక్షకుడిగా అంగీకరించి ఆయనయందు విశ్వాసముంచిన వారికే. ప్రభువును తృణీకరించే వారికి పరిశుద్ధమైన దానిలో పాలు లేదు. సర్వసృష్టికి సువార్త ప్రకటింపబడుతుంది. కాని దానిని అంగీకరించిన వారే ప్రభువు నిత్యరాజ్యమునకు వారసులు. పరిశుద్ధమైన దేవుని వాక్యమును పరిశుద్ధులే గ్రహిస్తారు. మూర్ఖులు వింటే వారు మనకు శత్రువులై మనలను హింసిస్తారు. మనపై పడి చీల్చివేస్తారు. పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టవద్దు. మీ ముత్యములను పందుల యెదుట వేయవద్దు. రక్షణ దేవుని వరము. చెప్పశక్యముగాని ఈ గొప్ప వరమును నీవు నిర్లక్ష్యము చేయవద్దు. హుందాగా జీవించాలి. ఎడాపెడా ఏది పడితే అది మాట్లాడకుండ నీ మాటలు త్రాసులో తూచినట్లుగా వుండాలి. దేవుని సేవించేవారు, విశ్వాసులు, జ్ఞానము కలిగి నోరు తెరవాలి. కృపగల ఉపదేశము బోధించాలి. అప్పుడు అన్యులు నీకు భయపడతారు. నీ సేవా జీవితములో దేవుని శక్తి కార్యములు జరుగుతాయి.

గయ్యాళి జగడగొండి భార్యకు దినమంతా వాక్యమందిస్తే ఏమైనా ప్రయోజనముంటుందా? “గయ్యాళితో పెద్ద యింట నుండుట కంటే మిద్దె మీద నొక మూలను నివసించుట మేలు.” సామె 21:9

“వివేకములేని సుందర స్త్రీ పందిముక్కున నున్న బంగారు కమ్మి వంటిది.” సామె 11:22

తెలివిలేని వారికి వాక్యమందిస్తే పరిశుద్ధమైనది పాడుచేసినట్లే. ఆ గయ్యాళి భార్య మారు మనస్సు కొరకు దేవుని సన్నిధిలో మోకరించి కన్నీటితో ప్రార్థిస్తే దేవుడు కార్యము చేస్తాడు. కొందరు స్త్రీలు తమ త్రాగుబోతు భర్తలకు వాక్యము బోధిస్తారు. ఏమైనా లాభముంటుందా? భర్త వీపు చితకబాదుతాడు. త్రాగుబోతుకు వాక్యము బోధించే కన్నా అతని కొరకు కన్నీటితో ప్రార్థించు. నీ ప్రార్థన జీవితమును బట్టి వాక్యము లేకుండానే రక్షింపబడతాడు. దేవునికి సమస్తము సాధ్యమే. ఆమేన్!

## యువ స్పందన



**పాస్టర్. పి. సురేశ్ బాబు**

# మోకాళ్ళ అనుభవం

**(2 రాజులు 1 అధ్యా)**

ఒకసారి ఒక ఆసామితో ఒక దైవజనుడు ఏదో మాట్లాడి వెనుదిరగటం దూరంనుండి ఒక ముసలావిడ చూచింది. ఆ ఆసామి దగ్గరకు వెళ్ళి అడిగింది "ఆ దైవజనుడు నీతో ఏమిటి మాట్లాడి వెళ్తున్నాడు?" అందుకా ఆసామి అన్నాడు "ఆయనకు స్థలం కావాలట. తన దగ్గర ఉన్న కొంచెం డబ్బులకే నా స్థలం ఇవ్వమంటున్నాడు. కుదరదని చెప్పి పంపేశాను" అన్నాడు. వెంటనే ఆ ముసలమ్మ అంటుంది "అయ్యా! ఇప్పుడు వెళ్ళిన ఆయన మోకరించి ప్రార్థించక ముందే వెళ్ళి ఆయన ఇస్తానన్న డబ్బు తెచ్చుకో. ఆయన మోకరించి ప్రార్థించాక మీకు చిల్లిగవ్వ కూడా దక్కదు గాని దేవుడు ఆ స్థలం వారికి ఇస్తాడు" అని అంది. ఆ ప్రార్థనా వీరుడు ఎవరో తెలుసా! **జార్జిముల్లర్.** ఆయన మోకరించి ప్రార్థిస్తే అద్భుతాలు కోకొల్లలుగా జరిగేవి. నీ జీవితంలో అటువంటి మోకాళ్ళ అనుభవం ఉందా? ప్రతి ఒక్క ప్రార్థనకు ఒక సమాధానం దేవుడు ఖచ్చితంగా ఇస్తాడు.

### ఏలీయా ప్రార్థన

ఏలీయాను పిలుచుకురమ్మని అహజ్యా 50 మంది సైనికులను, ఆ 50 మందికి ఒక అధిపతిని పంపించాడు. వారు వెళ్ళి ఏలీయాను కనుగొన్నారు. అప్పుడు ఏలీయా కొండమీద కూర్చున్నాడు. ఆ అధిపతి ఏలియాను సమీపించి "దైవజనుడా, నిన్ను దిగిరమ్మని రాజు ఆజ్ఞాపించుచున్నాడు" అన్నాడు. ఏలీయా దిగిరాలేదు గాని ఆకాశమునుండి అగ్ని దిగి వచ్చింది. ఏలీయా ఆజ్ఞాపించగా ఆ అగ్ని భయపడి దిగివచ్చింది. ఏలీయాను దిగిరమ్మన్నవాడు కూడా తిరిగి దిగలేక అక్కడ అగ్నికి ఆహుతై చచ్చాడు. అక్కడకు వచ్చిన 50 మందిని కూడా ఆ అగ్ని దహించి బూడిదచేసింది. వారందరూ ప్రాణాలు పోగొట్టుకున్నారు. రాజు అధికారానికి రాజు పరివారము భయపడతారు. కాని దేవుని సేవకునికి సర్వసృష్టి భయపడతాయి, లోబడతాయి. రాజు అధికారం గొప్పదా? దేవుని సేవకుని అధికారం గొప్పదా? దేవుడే ఆ అధికారాన్ని తన సేవకునికి ఇచ్చాడు. దైవజనుడు దేవునికి ప్రార్థిస్తూ, పరిస్థితులను విశ్వాసంతో శాసించాలి. దేవునికి లోబడుతూ, పరిస్థితులను మనకు దేవుని శక్తి ద్వారా లోబరచుకోవాలి. మరలా రెండవసారి రాజు మరో 50 మందిని ఒక అధిపతిని పంపి ఏలీయాను పిలుచుకురమ్మని పంపించాడు. వారు కూడా అదే మాట అంటున్నారు **"దైవజనుడా, నిన్ను దిగిరమ్మని రాజు ఆజ్ఞాపించుచున్నాడు"** అక్కడ శవాలను చూచికూడా వారికి బుద్ధి రాలేదు! కొంత మందికి పరిస్థితులను చూచి కూడా బుద్ధి రావడంలేదు. ఎవరు గొప్పవారో గ్రహించ లేకపోతున్నారు, గ్రహింపులేక నశించిపోతున్నారు. మరల



అదే పరిస్థితి ఏలీయా దిగి రానేలేదు. మరల ఆకాశమునండి అగ్ని దిగివచ్చి వారిని దహించివేసింది. ఒక్కరూ తప్పించు కోలేక అందరూ చని పోయారు. గమనించండి అగ్ని ఆకాశము నుండి అంటే దేవుని వద్దనుండి వచ్చి రాజు పరివారాన్ని శిక్షించింది. వెళ్ళిన వారు తిరిగి రావడంలేదు.

## అధిపతి ప్రార్థన

రాజు మరో గుంపును పంపించాడు. వారు కూడా 50 మంది సైనికులు, ఆ యాభైమందికి ఒక అధిపతి. అయితే ఈ వచ్చిన అధిపతి పరిస్థితులను గమనించాడు. అంతకు ముందు వచ్చినవారు ఎలా ప్రాణాలు పోగొట్టుకున్నారో చూసాడు. 102 మంది వస్తే 102 మంది చని పోయారు. ఇప్పుడు మరో 51 మంది వచ్చారు. దైవజనుని శక్తిని గ్రహించాడు. వచ్చి రాగానే ఆ అధిపతి ఏలీయా ఎదుట మోకాళ్ళు వంచాడు. తను ఖడ్గం ధరించిన అధిపతి, 50 మంది బలగమున్న నాయకుడు అయినప్పటికి ఆ దైవజనుని ముందు అవి ఎందుకు పనికిరానివని గ్రహించాడు. మోకాళ్ళు వంచాడు, తల దించాడు, అన్నిటికంటే ముందు అతని హృదయం వంగి దేవునికి లొంగింది. దైవజనునితో



***"దైవజనుడా! దయచేసి నా ప్రాణమును నీ దాసులైన యీ యేబదిమంది ప్రాణములను నీ దృష్టికి ప్రియమైనవిగా ఉండనిమ్ము. చిత్తగించుము, ఆకాశమునుండి అగ్ని దిగి వెనుకటి పంచ దశాధిపతులను ఇద్దరిని వానివాని యేబదిమందితో కూడ దహించెను, అయితే నా ప్రాణము నీ దృష్టికి ప్రియమైనదిగా ఉండనిమ్ము"*** అంటూ మనవి చేసుకుంటున్నాడు. తన ముందు వచ్చినవారు ఏమయ్యారో! ఎలా చనిపోయారో! గ్రహించినట్టుగా కనబడుతుంది. ఏలీయాను పిలుచుకొని వెళ్ళడానికే వచ్చాడు కాని ఈ అధిపతి తన ప్రాణం కాపాడు కోవడానికన్నట్టు ఏలీయా దగ్గర మోకాళ్ళుని బ్రతిమలాడు కుంటున్నాడు. దైవజనుడు సమాధానం ఇవ్వకముందే దేవుడు సమాధానం ఇచ్చాడు. అతని మోకాళ్ళ అనుభవం పరలోకపు దేవుని కదిలించింది. దేవుని దూత దిగి వచ్చింది. ముందు వచ్చిన అధికారుల తీరుకు ఈ అధిపతి తీరుకు వ్యత్యాసం గమనించండి. పరలోకం నుండి దూత ఏలీయా దగ్గరకు కబురు తెచ్చింది, ఈ మోకాళ్ళ ప్రార్థన పరలోకానికి చేరబట్టే! రాజు రమ్మన్నప్పుడు ఏలీయా దిగిరాలేదు గాని దేవుడు దిగి వెళ్ళమని చెప్తున్నాడు ఇప్పుడు. ఏలీయా దిగి వెళ్ళాడు. నీ దీనత్వము దేవుని కదిలించేదిగా ఉంటుందా? ప్రవర్తన మారితేనే పరిస్థితులు మారేది. మునుపటి అధికారుల ప్రవర్తన వేరు, వారికి కలిగిన పరిస్థితి వేరు. ఇప్పుడు మూడవ అధిపతి ప్రవర్తన ఆ ముందు వచ్చిన అధిపతుల ప్రవర్తనకు భిన్నంగా ఉంది, అలాగే వారికి సంభవించినట్టు గాక ఇతనికి సంభవించిన పరిస్థితి కూడా భిన్నంగా ఉంది. నీ పరిస్థితిలలో మార్పురావాలని నీవు ఆశిస్తే నీ ప్రవర్తనలోనే ముందు మార్పు రావాలని దేవుని వాక్యం సెలవిస్తుంది. నీకు అధికారాలేమైనా ఉంటే, నీకు హోదా ఏమైనా ఉంటే అవి దేవుని దగ్గర పనికిరాని చెత్త అని గ్రహించి విడిచిపెట్టు, మోకరించి దేవునికి విధేయత చూపించి లోబడు, ఆయనను బతిమలాడుకో నీవెవరివైనా సరే నీలో ఉన్న ఆ తగ్గింపును ఆయన చూస్తున్నాడు. ఆ అధిపతి దీనత్వము నకు పరలోకం నుండి కనికరం కదిలి వచ్చింది. ముందు వచ్చిన అధిపతుల గర్వానికి నాశనం దిగి వచ్చింది.

## ప్రార్థన ఆలకించే దేవుడు

మరో మాట మన దేవుడు ప్రార్థన ఆలకించేవాడు. ఏలీయా ప్రార్థన విని అగ్నిని పంపాడు, అధిపతి ప్రార్థన విని ఏలియాను పంపాడు. మరి నీవు నేను దేవుని కనికరాన్ని పొందు కుంటున్నామా? లేక నాశనాన్ని పొందుకుంటున్నామా? ఈ ముగ్గురు అధిపతులు ఇశ్రాయేలీయులే! అబ్రాహాము వారసులే! మనమూ విశ్వాస సంబంధంగా అబ్రాహాము వారసులమే గాని అది మాత్రమే సరిపోదు. నీలో ఆయనకు లోబడే స్వభావం, వినయ విధేయతలు, ఆయనకు భయపడే స్వభావాన్ని దేవుడు చూడగోరుతున్నాడు. మరి మోకరించి దేవుని సమాధానాన్ని, కృపను, కనికరాన్ని పొందుకుందామా! ఆమేన్!

మారిన జీవితాలు

# రక్షించిన నా యేసు

## శ్రీమతి. మీనా



**గోదావరి** జిల్లా రాజమండ్రి సమీపాన, రఘుదేవపురమనే గ్రామంలో నా బాల్యం గడిపాను. నా తల్లి దండ్రులు ఆ ప్రాంతంలో పేరున్న వ్యాపారులు. మా అమ్మగారిపేరు సుబ్బలక్ష్మి. మా కుటుంబాలలో ప్రథమంగా క్రీస్తును అంగీకరించిన విశ్వాసి.

"సువార్తను బోధించు వారి పాదములు అతిసుందరములు" దైవ వాక్యానుసారంగా, మరియమ్మగారనే క్రైస్తవ బోధకురాలి సువార్త పరిచర్య ద్వారా, యింటింటికీ అందించిన వాక్యమే వెలుగుగా మా యింటి దీపం వెలిగింది.

మా అమ్మ, మొదటిగా పాఠాలు బోధించి ప్రార్థనావశ్యకత వివరించేది. చదువు ధ్యాసలో ఉంటూ మేమేనాడూ ఆ వాక్యవిలువను పట్టించుకోలేదుకాని విగ్రహారాధన పూర్తిగా మానివేసాము. మా అమ్మగారు వాక్యానుసారంగా పాపక్షమాపణ, పశ్చాత్తాప ఫలితంగా క్రీస్తుద్వారా రక్షణానుభవాన్ని పొందుకొని బాప్తీస్మము తీసుకొన్నారు. మాకు తెలియకనే అదొక గొప్ప లాభాలనిస్తుందనే ఆశతో నేను కూడా బాప్తీస్మంకావాలనీ, అమ్మలో ఉండే శాంతి, సంతోషాలు పొందాలనే ఆశతో అడిగి పొందుకున్నాను.

మేమీ విశ్వాసంలో జీవించడము కేవలము రహస్యంగానే జరిగింది. మా నాన్నగారు వ్యాపార గొడవలతో యింట్లో లేని సమయాల్లో దైవధ్యానమే మా అమ్మగారి ప్రాధాన్యతగా భావించేవారు.

మా అక్క నేను అమ్మ అనుభవాల్ని ఒక పత్రికగా చదివేవారం. యిష్టంగా ఉండేది గానీ, అనుసరించలేదు. ఆ తర్వాత నాకు మంచి ఆశయాలు గల భర్తతో వివాహమయింది. మా అమ్మ నాకు వివేకాన్ని కల్గించే ఎన్నో ప్రభోదాలందించింది.

"వైవాహిక జీవితంలో విజయానికి మొదటి మెట్టు సరియైన వ్యక్తిని ఎన్నుకొనుటతోపాటు సరియైన భార్యగా మారాలి. 1 పేతురు 3:3-4.

- మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంకారముగా ఉండాలి.
- భర్త పరివారాన్ని ప్రేమతో ఆదరించాలి.
- అనుకోనిరీతిగా అందరూ అభిమానంతో చూస్తారనే నమ్మకం లేదు. తిరస్కారాలు, విరోధాలు, కలతలు, దుఃఖాలు ఎదురైతే, ఎవరికన్నీళ్ళు వారే తుడుచుకోవాలి.
- తల్లి దండ్రుల కన్నా మిన్నగా ప్రేమించే దేవుడు ఒక్కడే, ఆయన



యేసుక్రీస్తు. ఆయన ఇమ్మానుయేలు అనగా మనకు తోడుగా ఉంటారు. సరియైన మార్గాన్ని చూపిస్తారు. "సత్యం, జీవం నేనే నన్ను పోలినడుచుకోవాలి. హృదయాన్ని కలవరం వేధిస్తే నన్ను ఆశ్రయించి ధైర్యంతో సాగిపోవాలి" అని చెప్పిన యేసు చేతిలో చేయివేసి కుటుంబాన్ని కాపాడుకొన వలసినదని అమ్మ అప్పగింతలలో చెప్పిన అమూల్య సందేశాలు నమ్మాను.

## కాపాడిన దేవుడు

అనుకోని రీతిగా నా భర్త వ్యాపారాన్ని ఆరంభించారు. బాగా నమ్మిన స్నేహితుల మోసం వల్ల ఆర్థికంగా చాలా చితికిపోయాము. కొన్ని కష్టాలు ఉప్పెనలాగా వచ్చి ఊబిలోకి లాగేస్తాయి. ప్రమాద రూపంలో వచ్చి మానసిక వికలాంగుల్ని చేస్తాయి. భూతంలా వెంటబడి తరుమాయి.

అదే రీతిగా ఈ సమస్యలు బాధించాయి. అనుకోని అవాంఛనీయ సంఘటనలను జీర్ణించుకోలేని బలహీనమైన మనస్సుతో ఆత్మహత్యా ప్రయత్నం చేశాను. నిద్రమాత్రల ఫలితం తీవ్రం కాకముందే ఆ దేవుడే నన్ను తన ఉద్దేశ్యంలో సాక్షిగా జీవించేందుకై బ్రతికించారు.

1995 సం॥లో విజయవాడ చేరాము. ఎందుకో అమ్మమాటలు, బైబిలు వాక్యాలు జ్ఞాపకంరాసాగాయి. బైబిలులో 127,128 కీర్తనలు ఫిలిప్పీ 4వ అధ్యాయంలో చింత గూర్చిన వివరాలు నన్ను ఆదరించాయి. జగత్పునాది వేయబడకమునుపే ప్రతి జీవిపట్ల ప్రత్యేక ప్రణాళికగల క్రీస్తు మమ్ములను విశ్వాస జీవితంలో స్థిరులుగా నిలుపుటకై మా అమ్మాయి ప్రదీప్తి స్నేహితురాలైన సుధా ద్వారా సహాయం చేసారు.

సుధ తల్లి దండ్రులు శ్రీ రమణ గారు, శ్రీమతి పార్వతి గారు ప్రభువులో విశ్వాసులు. కృపానిధి సంఘ సభ్యులు, శ్రీ పంచశిల బంగారపు షాపులో వ్యాపారులు. వారి పరిచయ ఫలితంగా ఒక గురువారం వారింట్లో వార కూడికలకు హాజరయ్యాను. అప్పటికే నేను స్వయం ఉపాదిపథకంలో బ్యూటీ పార్లర్ పెట్టి నష్టంలో ఉన్నాను.

## కరుణించిన దేవుడు

"ఒక వేళ ఈ వ్యాపారంలో నాకు మేలు జరిగితే ఆ క్రీస్తును వెంబడిస్తాను. యిక ఎన్నటికీ దూరంకాను" అని మనస్సులో నిశ్చయతతో ఆ మరుసటి రోజు శుక్రవారం సాయంత్రం జరిగే ఉపవాసకూడికకు వెళ్ళగా ఎందరో ప్రతి జనములో నుండి క్రీస్తును నమ్మిన విశ్వాసులను చూచాను. చాలా ఆశ్చర్యపడ్డాను. నా సమస్య తీరి ఆర్థికంగా గట్టెక్కాను.

క్రీస్తు మృదుమధుర స్వరాన్ని పాస్టరు దంపతుల ఆప్యాయత, ఆదరణ నన్ను ధైర్యపరిచింది. కొందరు విశ్వాస సోదరీలు పరిచయ మయ్యారు. మేముండే ఇంటికి అతి దగ్గరగా ఉండే వీరి సహచర్యంతో క్రీస్తులో విశ్వాసులుగా నేను మా పాప ప్రదీప్తి స్థిరపడ్డాము. వాక్యబోధ ద్వారా రక్షణ అవశ్యకత గ్రహించాము. దేవుని వాక్యము నెమ్మది నిస్తుంది. తెలివిని పుట్టిస్తుంది. మానవ జీవిత కన్నీళ్ళు, కష్టాలు మనలో అశాంతి, అనారోగ్యం, అసహనాన్ని రూపుమాపి, కనికరాన్ని చూపి, విచక్షణా జ్ఞానాన్ని సమృద్ధిగా ప్రసాదించే శక్తి నిస్తుందని గ్రహించాను. యితర విశ్వాసుల సాక్ష్యాలు దయతో ధైర్యపరిచి, నిత్యం నడిపించే దేవుని కాపుదలతో సైతాను క్రియలు తొలగించి దేవునికిష్టంగా జీవించే విధానాన్ని బోధపర్చాయి.

నేను నా కుమార్తె క్షమాపణ ద్వారా రక్షణానుభవాన్ని పొందుకున్నాము. బాప్తీస్మ అనుభవాల్ని స్వీకరించాము. విశ్వాస ఎదుగుదలకు కావలసిన పద్ధతులతో సాగిపోతున్నాము. (అపో. 1:8 ఆధారంగా) జీవితపు పెను తుఫానులలో, అగ్ని జ్వాలల నుండి మనలను భద్రపరచడు గానీ, వాటిలోగుండా మనతో నడుస్తాడు.

"నీవు చేయగల్గిన దానినే నీవున్న చోట, నీకున్న సామర్థ్యముతో చేయాలి" అనే సత్యాన్ని నమ్మాను. బిడ్డలను విశ్వాసులుగా నడిపిస్తున్నాను. మా కుమార్తె ప్రదీప్తికి విశ్వాసి అయిన వరునితో వివాహమయింది, వారిప్పుడు ఆస్ట్రేలియాలో కంప్యూటరు ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. 1 పేతురు 5:1 ఆధారంగా వ్యక్తిగతానుభవాన్ని భద్రపరచు కుంటున్నాను. యేసు రక్తంలో, ఆయన నామంలో విజేతలుగా ఈ తరం సాక్షులముగా సాగి పోవుట మన కర్తవ్యం. సంఘ పాస్టరుగారి ఆధ్వర్యాన్ని గొప్ప విశ్వాసుల సహవాసంలో ఒకరైన గ్రేస్‌విజయ టీచరు గారి ప్రోత్సాహంతో ఒక సాక్షిగా యీ సాక్ష్యాన్ని అందించే ధన్యత నిచ్చిన నా ప్రియ నమ్మకమైన క్రీస్తుకే మహిమ ఆమెన్.

బాలస్పందన

పి. సురేశ్‌బాబు



# రొట్టెలు చేపలు మిగిలిపోయాయి

**"డాడీ** చర్చిలో చందా వేయడానికి రెండు రూపాయలు, నాకు చాక్లెట్ కొనుక్కోవడానికి రెండురూపాయలు ఇవ్వరా!" అంటూ సన్నీ వాళ్ళడాడీ ముందు చెయ్యిచాపి ముందు నిలుచున్నాడు. చర్చికి వెళ్ళడానికి హడావిడిగా సిద్ధపడుతున్న సన్నీ వాళ్ళ డాడి జేబులోనుండి రెండు రెండురూపాయలు బిళ్ళలు తీసి సన్నీ చేతిలో పెడ్తూ "మొత్తం కొనుక్కోకూడదు! చర్చిలో రెండు రూపాయాలు చందా వెయ్యి" అంటూ కొంచెం గద్దింపుగా చెప్పాడు. "సరే డాడి" అంటూ సన్నీ ఆ డబ్బులు జేబులో వేసుకున్నాడు. కాని మనసులో చందా డబ్బులతో పుల్లఐసు కొనుక్కుందామని ముందే అనుకున్నాడు. అందరూ చర్చికి వెళ్ళారు. పాటలు పాడారు. గ్రంధపటనం తరువాత పాస్టర్ గారు వాక్యం మొదలుపెట్టారు. "యేసుక్రీస్తు ఐదువేలమందికి రొట్టెలు చేపలతో భోజనం పెట్టాడు. మరి అంతమందికి వడ్డించడానికి, వారందరూ కడుపునిండా తినడానికి సుమారుగా ఎన్ని రొట్టెలు, చేపలు కావాలి?" అని ప్రశ్నించి పాస్టర్ గారు అందరివైపు ఒకసారి కలియచూశారు. సన్నీ వెంటనే మనసులో లెక్క వేయడం మొదలుపెట్టాడు. "ఒకొక్కరికి ఒక చేప రెండు రొట్టెలు ఉంటే కడుపునిండుతాయేమో! అని 10 వేల రొట్టెలు, 5 వేల చేపలు సరిపోవచ్చు!" అని ఒక కాకి లెక్క వేశాడు. పాస్టర్ గారు అన్నారు "సుమారుగా కొన్ని వేల రొట్టెలు, చేపలు అవసరమవుతాయి. కాని యేసుక్రీస్తు 5 రొట్టెలు, 2 చేపలతో 5వేల మందికి భోజనం కడుపునిండా పెట్టాడు. ఇంకా బోలెడంత భోజనం మిగిలిపోయింది. ఆ ఐదు రొట్టెలు రెండు చేపలు ఒక చిన్న పిల్లవాడు యేసుక్రీస్తుకు ఇచ్చాడు. ఆ చిన్న పిల్లవాడు తెచ్చిన వాటితోనే యేసుక్రీస్తు అంత అద్భుతం చేశాడు." వెంటనే సన్నీ మనసులో "అమ్మో!" అని అనుకుంటూ ఆశ్చర్యంగా పాస్టర్‌గారి వైపు చూస్తూ శ్రద్ధగా వింటున్నాడు.

మరల పాస్టర్ గారు "ఆ చిన్న బాలుడు కూడా తృప్తిగా కడుపునిండా భోజనం చేశాడు. తను ఇచ్చిన రొట్టెలు చేపలుతో ఇంతమంది భోజనం చేస్తుంటే ఆ చిన్నపిల్లవాడు ఆశ్చర్యంగా యేసుక్రీస్తువైపు, భోజనం చేస్తున్న అంతమంది ప్రజలవైపు ఎంతో



ఆశ్చర్యంగా చూస్తూ ఆనందంతో నిండిపోతున్నాడు. ఆ చిన్న పిల్లవాడు ఇంటికి వెళ్ళగానే వాళ్ళ మమ్మీ అడుగుతుంది "బాబూ తీసుకువెళ్ళిన రొట్టెలు, చేపలు తిన్నావా?" అని అప్పుడు ఆ చిన్నవాడు అంటున్నాడు "మమ్మీ నేను తిన్నాను, నాతో ఇంకా చాలా మంది కూడా అవే తిన్నారు" అన్నాడు. "చాలామంది తిన్నారా? మరి నీకు సరిపోయిందా?" అని ఆశ్చర్యంగా అడిగింది. ''ఓ! కడుపునిండా తిన్నాను, అందరూ కడుపునిండా తిన్నారు. ఇంకా చాలా మిగిలిపోయాయి.'' అన్నాడు ఆ బాలుడు వెంటనే ఆమె "మిగిలిపోయాయా? నీవు చెప్పేది నాకేమి అర్థం కావడంలేదు. నీకు నేను ఐదు రొట్టెలు, రెండు చేపలే కదా ఇచ్చాను."అంది. "అవును మమ్మీ గాని నేను వాటిని యేసయ్యకు ఇచ్చాను అయన వాటిని చాలా ఎక్కువ చేశాడు. అందరికి ఇచ్చాడు." అన్నాడు ఆ చిన్నవాడు. "అందురూ యేసయ్య ఏమి ఇస్తాడో అనుకున్నారు మమ్మీ. ఆ యేసయ్యకు నేనిచ్చినవే ఆయన అందరికి ఇచ్చాడు. నాకు చాలా సంతోషంగా ఉంది" అన్నాడు. ఆ తల్లి ఇంత అద్భుతం జరగించడానికి యేసయ్య తను కుమారుణ్ణి వాడుకున్నందుకు ఎంతో సంతోషించింది. నీవు కూడా ఇచ్చే ప్రతి చిన్న కానుకను దేవుడు ఆశీర్వదించి దానిని గొప్పచేస్తాడు. పెద్దవాళ్ళు ఇచ్చేవే కాదు, చిన్న పిల్లలు ఇచ్చేకానుకను కూడా దేవుడు ఎంతగా ఆశీర్వదిస్తాడో చూశారా!" అంటూ ముగింపుగా "నీ కానుకను దేవుడు ఈ రోజు ఆశార్వదించి ఎంతోమందికి ఉపయోగపడేటట్లు చేస్తాడు." అని చెప్పారు.

సన్నీ మనసులో అనుకుంటున్నాడు "అప్పుడు నేను యేసుక్రీస్తు దగ్గర ఉంటే బాగుండు. నా దగ్గర ఉన్న డబ్బులన్ని ఇచ్చేవాడిని, అయినా ఈ రోజు డాడీ ఇచ్చిన డబ్బులన్నీ యేసయ్యకే ఇస్తాను." అని కానుకల పట్టే సమయంలో తన దగ్గర ఉన్న నాలుగు రూపాయలు చందా పెట్టెలో వేసేశాడు. సన్నీకి ఇప్పుడు యేసుక్రీస్తు తన డబ్బు తీసుకున్నాడా! లేదా! అని ఆలోచన మొదలుపెట్టాడు. చర్చి అయిపోయింది. అందరూ చర్చినుండి బయటకు వచ్చి వారి వారి ఇళ్లకు బయలుదేరారు. సన్నీ వాళ్ళ డాడి సన్నీను వాళ్ళ మమ్మిని తీసుకొని రోడ్డుమీదకు వచ్చి దాహంగా ఉందని ఒక కూల్‌డ్రింక్ షాపులో డ్రింక్స్ త్రాగడానికని వారిని తీసుకొని వెళ్ళాడు. అక్కడ కూల్‌డ్రింక్స్ తీసుకొని త్రాగుతూ "సన్నీ చాక్లెట్ కొనుక్కున్నావా?" అని అడిగాడు. సన్నీ "లేదు డాడి! యేసయ్యకు మొత్తం ఇచ్చేశాను. ఆయన అవి అందరికి పంచుతాడు కదా! నాక్కూడా ఇస్తాడు." అన్నాడు. ఆ వాక్యం తనకు ఎలా అర్థమయ్యిందో సన్నీ మాటల్లో చక్కగా తెలుస్తుంది. వెంటనే వాళ్ళడాడీ ''చాలా మంచి పని చేశావు. మనం దేవునికిస్తే దేవుడు అవి అనేకులకు ఇచ్చి మనకు కూడా ఇస్తాడు.'' అని మెచ్చుకొని తన జేబులోనుండి ఒక పదిరూపాయలు నోటు తీసి "ఇదిగో నీకు ఏ చాక్లెట్ కావాలో కొనుక్కో" అని ఇచ్చాడు. సన్నీకి పాస్టర్ గారు వాక్యం చెప్తూ ఆ చిన్న బాలుడు ఎంత ఆనందించాడని చెప్పారో అంత సంతోషం కలిగింది. తను ఇచ్చిన డబ్బులు అప్పుడే యేసయ్య తీసుకొని ఎక్కువ చేసి, మిగిలేటట్టుగా చేసాడని నమ్మి మనసులో సంతోషిస్తున్నాడు. రెండు రూపాయాలు కానుకవేసి రెండు రూపాయాలు కొనుక్కోవలిసిన సన్నీ మొత్తం నాలుగు రూపాయలు దేవునికి ఇచ్చేశాడు. దేవుడు సన్నీకి పది



రూపాయలిచ్చాడు. చాక్లేట్స్ కొనుక్కొన్నాడు. ఇంకా డబ్బులు మిగిలాయి. చూశారా పిల్లలూ దేవునికి ఇస్తే ఆయన మనకిస్తాడు. పిల్లలూ మనం ఇచ్చే చిన్న కానుక దేవునికి ఇష్టం. వాటిని ఎక్కువ చేసి దేవుడు నిన్ను తృప్తిపరుస్తాడు. దేవునికి ఇవ్వడం నేర్చుకుంటే నీకు కావలిసినవన్నీ నీకు దేవుడు ఇస్తూ ఉంటాడు. ప్రతిదానిలో నీకు తక్కువ కాకుండా చేసి ఇంకా మిగులేటట్లుగా చేస్తాడు. ఆమేన్!

# క్లుప్త ప్రసంగాలు

## దేవుని కిష్టమైనవి

1. విరిగిన మనస్సు. కీర్తన 51:17
2. దేవుని చిత్తం చేయుట్టం. యోహాను 8:29, 1యోహాను 3:22;యెష 58:7,8
3. సత్యవర్తనులు. సామె 12:22
4. యదార్ధవర్తనులు. సామె 11:20
5. అర్పణలు. ఫిలి 4:18
6. ఉపకార ధర్మము కలిగియుండుట. హెబ్రీ 13:36
7. దేవుని ఉద్దేశ్యము నెరవేర్చుట. అపో 13:23

## పాపమంటే....

1. ఆజ్ఞను అతిక్రమించుట. 1యోహాను 3:4
2. మేలు చేయకపోవుట. యాకోబు 4:17
3. విశ్వాసము కానిది. రోమా 14:23
4. దురభిమానము. కీర్తన 19:13
5. ప్రార్ధన చేయక పోవడము. 1 సమూ 12:23
6. మూర్ఖుని యోచన. సామె 24:9
7. సకల దుర్నీతి. 1 యోహాను 5:17

## దేవునికి సంతోషం

1. మారుమనస్సు యెహె 18:23
2. బాప్తీస్మము మత్తయి 3:16; లూకా 7:29,30
3. ఆజ్ఞప్రకారం నడువటం.2 సమూ 15:22
4. ఆయనను బట్టి అతిశయించుటం. యిర్మియా 9:24, కీర్తన 20:7
5. ప్రార్ధన చేయుటం.లూకా 3:21,22;సామె 15:8
6. ఆయన కృప కొరకు కనిపెట్టుట.కీర్తన 147:11
7. జ్ఞానము సంపాదించుట. సామె 27:11

## ఒప్పుకోవటం వలన....

1. రక్షణ. రోమా 10:9
2. పాపక్షమపణ. 1యోహాను 1:9
3. కనికరింపబడుదుము. సామె 28:13
4. ఆయన అధికారమునకు ఒప్పుకొనుట. సామె 3:6
5. మనలను ఆయన ఒప్పుకొనును. మత్తయి 10:32; లూకా 12:8
6. ఒప్పుకొంటే గొప్ప ఫలం పొందుకుంటాం. హెబ్రీ 10:34,35
7. ఒప్పుకొనిన దావీదు. 2 సమూ 12; కీర్తన 51

## యధార్ధత

1. మాట్లాడుటలో యాధార్ధత. యెషయా 33:15
2. ప్రవర్తనలో యధార్ధత. కీర్తన 15:2
3. ప్రేమలో యధార్ధత. 2 కొరింథీ 8:8
4. పనిచేయుటలో యధార్ధత. 2 దిన 31:20
5. ఇచ్చుటలో యధార్ధత. 1 దిన 29:17
6. నడుచుటలో యధార్ధత. 1 రాజు 15:4
7. భక్తిలో యధార్ధత. ఎఫెసీ 4:24

## అక్టోబర్ గ.ను.క ఆల్ కరెక్టు వ్రాసినవారి పేర్లు

వై.మరియమ్మ-చెన్నై, పి.జెర్మియా-పెదవులిపాక, యస్.యఫ్.కస్తూరిభాయి-మదనపల్లి, బి.సుగుణమ్మ-కావలి, ఎ.కె.జయమ్మ-అనంతపురం, ఆర్.జయమ్మలాబాను -గుంతకల్లు, జె.ప్రసాదరావు-ఆర్.యర్రపాలెం, యం.సి.మనోహరమ్మ -అనంతపూర్, యస్.మార్తమ్మ-గుంతకల్లు, కె.విమల -హైదరబాదు, యమ్.సుమలతఏంజల్ -కర్నూలు, వై.పి.మీరాప్రమీల-హిందూపురం, యస్.శాంతిశ్రీ -నిమ్మకూరు, వి.జడ్సన్-అమీనాపురం, బి.కెంపురత్నకుమారి -రంగంపేట, కె.విజయ-తెనాలి, కె.భారతిదేవప్రియం-కడప, యస్.జాషువామాథ్యాస్ -ఒంగోలు, యస్.రూతు ఆమోసు-కనిగిరి, కె.కనకమ్మ-హన్మకొండ, దేవకరుణడేవిడ్ -అనంతపూర్, జి.కె.యల్.సుగుణమ్మ-బద్వేల్, Mr.Mrs జె.స్వామినాధన్-కుప్పం, జె.సరోజిని-రాజమండ్రి, యస్.డి.ప్రభావతి-బేస్తవారిపేట, మార్తయేసుదాస్ -జమ్మలమడుగు, బి.అనీమేరి-హైదరబాదు, బి.ఏలీషారావు -గుడివాడ, జె.శారాసుగుణ-జమ్మలమడుగు, జి.విమలాప్రభావతి -బద్వేల్, వి.ఫ్లోరెన్స్‌చార్లెస్-కరీంనగర్, సి.హెచ్.శారావిజయ్ కుమార్ -విశాఖపట్నం, యస్.జోనాతాన్-ఒంగోలు, పరిమళగ్రేస్ విమల-నాయుడుపేట, వై.మాణిక్యం-కంచికచర్ల, కె.శెశీల్య-కంచికచర్ల, వై.ఎస్తేరమ్మ-కంచికచర్ల, వి.నాగమణి -గంపలగూడెం, యమ్.రత్నకుమారి-అమ్మిరెడ్డిగూడెం, బి.మణిజయప్రకాశ్-అమ్మిరెడ్డిగూడెం, హెచ్.సరళమ్మ -గిద్దలూరు, సి.హెచ్.కస్తూరిభాయి-చీరాల, పి.గ్రేషియస్ -పెదవేగి, పి.నయోమి-బెంగళూరు, యమ్.మేరీ -విశాఖపట్నం, జి.రిబ్కమ్మ-కలసపాడు

**ఒకతప్పుతో వ్రాసినవారు:** కె.జె.మార్గరెట్‌పద్మాకర్-గుత్తి, వి.యం.ప్రభావతి-హైదరాబాదు, కె.కృపానందం-చెన్నై, కె.ప్రేమరూతు-గుంటూరు, యు.యస్.పురుషోత్తం -ప్రొద్దుటూరు, యమ్.సాగర్‌బాబు-నంద్యాల, మనితాప్రభాకర్ -నంద్యాల, ఆర్.యస్.విజయకుమారి-మదనపల్లి, బి.కృపానందం-నర్సాపురం, జి.స్వర్ణలతాసుందరం-కడప, బి.అంబుజా-హన్మకొండ, ఎ.మునిరాజు-కడప, బి.ఆశార్వాదం -పిఠాపురం,టి.యమ్.సుగుణ-శ్యాంపేట, యస్.అరుణకుమారి -గిద్దలూరు, యస్.దేవమణి-ఎమ్మిగనూరు, యమ్.రఘాన్సి -హన్మకొండ, ఎ.నవమ్మ-పొదలి, జి.పాల్-కలసపాడు, పి.యస్.భాగ్యవతమ్మ-గిద్దలూరు, జేన్‌ఆనంద్-డోన్, బి.కె.శ్యామలదేవి-కర్నూలు, బి.శాంతకుమారి-కడప, జి.యస్.సునీతారావు-బద్వేల్, హెచ్.ఫ్లోరెన్సమ్మ-చిన్నదొర్నాల, బి.ఐజయ్య-జమ్మలమడుగు, ప్రసన్నలక్ష్మి-గిద్దలూరు, యమ్.సంపతీపీటర్-పరకాల, పి.దేవదానం-నంద్యాల, బి.యస్.హేమలతపాల్-మదనపల్లి, డి.డి.డి.ఎ.యస్.మణి -విశాఖపట్నం, వి.యల్.ప్రసూనాంబ-గుంతకల్,

**కవితా స్పందన**

# యేసు

కాలం ఆవిర్భవించక ముందే
సత్యం తానై ఉన్నవాడు
భూగోళపు జలాలపై
ఆత్మయై విహరించినవాడు
విశ్వాంతరాళంలో ఓంకారమై
నినదించిన వాడు
ప్రేమ - కరుణ - క్షమ
సాకారమై సాక్షాత్కరించినవాడు
మలిన మానవత ప్రక్షాళనకు
ఏకైక విమోచన యజ్ఞమై
ముక్తి చూపిన వాడు
ప్రజాపతియై జగత్‌పాలన సాగించేవాడు
సిలువ ధారియై అవనీ తలాన
అవతరించిన వాడు
ఆ యేసు సనాతనుడు
ఆ ప్రభువు అల్ఫా ఒమేగా
ఆ గురుదేవుడు
సర్వ జగద్రక్ష

- డా॥ కొండెపోగు బి.డేవిడ్ లివింగ్‌స్టన్



# RECOGNIZING GOD'S OWNERSHIP

Ken Birks, Pastor/Teacher

**Practicalities Of Recognizing God's Ownership.**

In this message today I want to share with you what the Bible says concerning how we can practically make God the owner of all that we have. Is this true in your life? How do we practically walk in the kind of stewardship God desires for our lives in today's world? How do we practically give up ownership of all that we have and become stewards without being an extremist or getting out of balance?




***Matthew 25:14-19*** *"For the kingdom of heaven is like a man traveling to a far country, who called his own servants and delivered his goods to them. "And to one he gave five talents, to another two, and to another one, to each according to his own ability; and immediately he went on a journey. "Then he who had received the five talents went and traded with them, and made another five talents. "And likewise he who had received two gained two more also. "But he who had received one went and dug in the ground, and hid his lord's money. "After a long time the lord of those servants came and settled accounts with them.*

This parable is about bringing our finances, our possessions, our gifts and our talents all under the Lordship of Jesus Christ by recognizing we are stewards and not owners. It's about investing all that we have in for the sake of His kingdom. How do we do that?

***Matthew 6:19-21*** *"Do not lay up for yourselves treasures on earth, where moth and rust destroy and where thieves break in and steal; "but lay up for yourselves treasures in heaven, where neither moth nor rust destroys and where thieves do not break in and steal. "For where your treasure is, there your heart will be also.*

With this in mind, let's look at some of the ways in which we invest the Lord's goods by laying up treasure in heaven and thus making Him the Lord of all that we have.

**1. The Giving Of The Tithe Is The Foundation.**

The giving of the tithe is the very foundation on which our stewardship of finances rests. It's when we give the 10th to Him before anything else is bought or paid for that we honor Him as Lord of our finances. By giving God the first fruits of our labor, we are investing in a continuous return for our investment.

***Proverbs 3:9-10*** *Honor the LORD with your possessions, and with the firstfruits of all your increase; so your barns will be filled with plenty, and your vats will overflow with new wine.*

***Romans 11:16*** *For if the firstfruit is holy, the lump is also holy; and if the root is holy, so are the branches.*

The giving of the tithe was a part of the kingdom blessing in every major covenant

that God has made with mankind.

- **Abraham** - gave a tithe and was extremely blessed in all that he did and was called the Father of our faith.
- **Jacob** - made a commitment to give the tithe even when he had nothing. His covenant with God gave birth to the nation of Israel through his twelve sons.
- **Moses** - Tithing was instituted as part of the Law of Moses under the covenant that God made with him.

**Why is the tithe important?**

***Malachi 3:8-10*** *"Will a man rob God? Yet you have robbed Me! But you say, 'In what way have we robbed You?' In tithes and offerings. You are cursed with a curse, for you have robbed Me, even this whole nation. Bring all the tithes into the storehouse, that there may be food in My house, and prove Me now in this," says the LORD of hosts, "If I will not open for you the windows of heaven And pour out for you such blessing That there will not be room enough to receive it.*

***Malachi 3:11*** *"And I will rebuke the devourer for your sakes, so that he will not destroy the fruit of your ground, nor shall the vine fail to bear fruit for you in the field," says the LORD of hosts...*




- It's our response to God's Covenant and Divine ownership in our lives.
- It is a major part in bringing our lives under Christ's Lordship, which is really not an option.
- If the first fruit is holy, the whole lump will be holy. God will bless the 90%.
- It blesses the heart by making it receptive to God's will.
- It brings forth God's blessing in every area of our lives — He rebukes the devourer.
- We are stealing from God when we withhold it.
- It blesses the church by enabling it to carry out a greater ministry.

***Exodus 19:5-6*** *'Now therefore, if you will indeed obey My voice and keep My covenant, then you shall be a special treasure to Me above all people; for all the earth is Mine. 'And you shall be to Me a kingdom of priests and a holy nation.' These are the words which you shall speak to the children of Israel."*

**2. Stewardship Involves the Giving of Offerings for Various Causes.**

There are many things that come up in the life of the church that require special offerings in order to move forward with the vision and purpose for which God has called us. We must be willing to give towards these things as they come up, whether it be time or finances.

***Luke 6:38*** *"Give, and it will be given to you: good measure, pressed down, shaken together, and running over will be put into your bosom. For with the same measure that you use, it will be measured back to you."*

***2 Corinthians 9:6-8*** *But this I say: He who sows sparingly will also reap sparingly, and he who sows bountifully will also reap bountifully. So let each one give as he purposes in his heart, not grudgingly or of necessity; for God loves a cheerful giver. And God is able to make all grace abound toward you, that you, always having all sufficiency in all things, have an abundance for every good work.*

In order to be a good giver you must, first of all, be a good manager of your budget and finances. If you are living beyond your means

and running up bills on credit cards and spending your money lavisously on things you really don't need, you will never be able give beyond the tithe.

**3. Stewardship Involves Giving To The Needs of the Poor.**

***Galatians 6:10*** *Therefore, as we have opportunity, let us do good to all, especially to those who are of the household of faith.*

***Luke 12:32-34*** *"Do not fear, little flock, for it is your Father's good pleasure to give you the kingdom. "Sell what you have and **give alms**; provide yourselves money bags which do not grow old, a treasure in the heavens that does not fail, where no thief approaches nor moth destroys. "For where your treasure is, there your heart will be also.*

Alms are kind deeds arising out of compassion, mercy and pity for the unfortunate. In the Old Testament the law prescribed gleanings from the harvest, the vineyards, and the grain in the corners of the field for the poor. Almsgiving in the New Testament was of two kinds: "alms of the dish," food and money received daily for distribution; and "alms of the chest" coins received on the Sabbath for widows, orphans, strangers and the poor. Practice in the New Testament Church is foreshadowed in the admonition of Jesus "give alms of such things as you have."

John strongly exhorts us in his epistle as to the importance of giving to those who have need of food and other kinds of assistance. Stewardship involves giving to these needs when it is in your power to do so.

***1 John 3:16-17*** *By this we know love, because He laid down His life for us. And we also ought to lay down our lives for the brethren. Whoever has this world's goods, and sees his brother in need, and shuts up his heart from him, how does the love of God abide in him?*

**4. Stewardship Involves Giving of Your Gifting In God.**

***1 Peter 4:10*** *As each one has received a gift, minister it to one another, as good stewards of the manifold grace of God.*

**III. Concluding Remarks.**

In closing, I want to emphasize that God only expects you to give according to your ability. It is equal sacrifice not equal giving. It is when your total finances are brought under the Lordship of Christ that God is able to bless you in ways that you are able to give more towards the work of the kingdom. As you do this God blessings continue to abound in your life and you find yourself in the position of being a steward and not an owner of what you have.

***Deuteronomy 16:17*** *"Every man shall give as he is able, according to the blessing of the LORD your God which He has given you.*

Charles Swindoll writes, "I have been thinking about why the Scriptures teach `It is more blessed to give than to receive.'" "Why is it that giving is preferred to receiving? Here are a few reasons that have come to my mind."

- Giving encourages unselfishness within us.
- Giving brings others needed relief and encouragement.
- Giving forces us out of our own tight radius world.
- Giving keeps us from becoming too attached to material things.
- Giving models the life Christ lived.
- Giving results in eternal rewards.
- Giving teaches us the value of servanthood.
- Giving makes us more cheerful, caring people.
- Giving prompts greater sensitivity toward others.
- Giving provides an example for others to follow.

No wonder the apostle Paul wrote that *"God loves a cheerful giver" (2 Corinthians 9:7b).*



# వివాహవేదిక

## వరుని కోసం...

1) 22 సం॥రాల వయస్సు 5’1” అడుగుల ఎత్తు కలిగి M.Sc చేసి ఇంజనీర్‌గా చేస్తున్న విశ్వాసియైన యువతికి 27 సం॥లోపు వయస్సు, 5’5 ఎత్తు మంచి ఉద్యోగము చేస్తున్న విశ్వాసియైన వరుడు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నం. 9491519087, 0884-2369119 **(SVV-M-269)**

2) 23 సం॥రాల వయస్సు కలిగి B.A చేసిన విశ్వాసియైన యువతికి 28 సం॥ల లోపు వయస్సు, మంచి చదువు కలిగి ఏదైనా ఉద్యోగం చేస్తున్న విశ్వాసియైన వరుడు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నం. 9550477950 **(SVV-M-270)**

3) 33 సం॥రాల వయస్సు కలిగి M.SC, B.Ed చేసి విజయవాడ ప్రభుత్వ పాఠశాలలో టీచర్‌గా చేస్తున్న విశ్వాసియైన యువతికి 35సం॥ వయస్సు, సుమారు 5’3” ఎత్తు కలిగి, (టీచర్/ఏదైనా) ఉద్యోగం చేస్తున్న విశ్వాసియైన వరుడు కావలెను. సంప్ర. నం. 0866-2484484, 9490933012 **(SVV-M-271)**

## వధువు కోసం...

1) 26 సం॥రాల వయస్సు కలిగి ప్రైవేటు ఉద్యోగం చేస్తూ. రు. 7000 జీతం గల విశ్వాసియైన వరునికు 20-23 సం॥ వయస్సు కలిగిన విశ్వాసియైన వధువు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెం. 8019481834, 9652580570 **(SVV-F-589)**

2) 27 సం॥రాల వయస్సు కలిగి M.Com చదివి సొంత ఫర్నిచర్ షాపు కలిగియున్న విశ్వాసియైన వరునికు 20-23 సం॥ వయస్సు కలిగిన విశ్వాసియైన వధువు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెం. 9618367422, 9246046435 **(SVV-F-590)**

3) 35 సం॥రాల వయస్సు కలిగి 5’4” ఎత్తుగలిగి B.A (Maths) చదివి ఓ ప్రైవేటు ఇన్‌స్టిట్యూట్‌లో మ్యాథ్స్ ఫాకల్టిగా చేస్తున్న విశ్వాసియైన వరునికి 25-30సం॥ వయస్సు, 5.2-5.4 ఎత్తుకలిగి, ఏదైన డిగ్రిచేసిన విశ్వాసియైన వధువు కావలెను. 0866-2486168 **(SVV-F-591)**

4) 25 సం॥రాల వయస్సు కలిగి 5’8” ఎత్తుగలిగి ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న విశ్వాసియైన వరునికి 20-22సం॥ వయస్సు, 5.3-5.6 ఎత్తుకలిగి చదువుకున్న విశ్వాసియైన వధువు కావలెను. 9885594585, 9966613052 **(SVV-F-592)**

5) 23 సం॥రాల వయస్సు కలిగి 5’9” ఎత్తుగలిగి సొంత వర్క్‌షాప్ కలిగిన విశ్వాసియైన వరునికి 19-21సం॥ వయస్సు, 5.4-5.6 ఎత్తుకలిగి చదువుకున్న విశ్వాసియైన వధువు కావలెను. 9885594585, 9966613052 **(SVV-F-593)**

### • అక్టోబర్ గ.ను.క జవాబులు •

**అడ్డం ▪**

2. కామందు 4.గువ్వల 7.రాకడ 8.పరిహారము 9.పూతు 11.భూమిని 13.నిరీక్షణ 17.మకమక 18.యుక్తకాలము 21.యేరులై 22.లోకము 23.అలయక

**నిలువు ▪**

1.మునుపటి 3.మందిరము 4.కారణభూతుడగు(తలక్రిందులు) 5.లష్మి 6.విరిగిన 10.శరీరియు 12.నియమము 14.గమలీయేలు 15.నమస్కులై (మనస్కులై గజిబిజి)16.యుక్తమే 19.లయకర్త 20.విశాల



ఆచార్య ఆరార్కే

# ప్రకటన గ్రంధ పరమ సత్యాలు

(గత సంచిక తరువాయి)

లేఖనాలకు కేంద్రంలో దేవుడున్నాడు, యేసుక్రీస్తు ఉన్నాడు. క్రీస్తే దేవుడు. ఆయన బైబిలునంతా నింపివేస్తున్నాడు. ఈ అవగాహన లేనిది మనకు ప్రకటన గ్రంధం అర్థం కాదు. నాలుగు సువార్తలలో కంటే కూడా ప్రకటన గ్రంథంలో యేసుక్రీస్తు వ్యక్తిత్వం ఎక్కువగా కనబడుతుంది. యేసుక్రీస్తు ప్రత్యక్షమిది. దేవుడు ఆయనకిచ్చిన మహిమప్రత్యక్షం. తన సేవకులకు తనను తాను ప్రత్యక్ష పరచుకున్నాడు. జరుగబోయే సంగతులను, సంఘటనలను చూపబోతున్నాడు. తన దాసుడైన యోహానుకు వార్త అందించాడు. పాఠకులూ గుర్తించండి. ఈ గ్రంథం పేరు ప్రకటన. ప్రకటనలూ కాదు ఇదంతా ఒకే ప్రకటన, ఒకే ప్రత్యక్షం. గ్రీకు భాషలో అపొకలిప్సస్ అంటాము. అనగా బయలుపరచబడింది, మరుగైనది, విడమరచబడింది, అందరికీ కనపడేటట్లు, వినపడేటట్లు చేయబడింది అని అర్థం. ఇది యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్షం. త్వరలో సంభవించనైయున్నవాటిని ఆయన ముందుగా చూపెడుతున్నాడు. ప్రకటన గ్రంధం చివరి అధ్యాయంలో చెప్పబడింది. ఈ గ్రంథమందు ఉన్న వాక్యములను ముద్రవేయవద్దు. కాలము సమీపమై ఉన్నది. ఈ గ్రంధానికి ముద్రలేదు, ముద్ర విప్పబడింది. గనుకే ఇది ప్రత్యక్షం. ఇది ప్రకటన. దానియేలు గ్రంథంలో ప్రవచనాలకు ముద్ర వేయవలసింది అని ఆజ్ఞాపించబడింది. ఈ రోజున యేసుప్రభువు ప్రబోధాలు ఎవరికి అర్థం కావని ఎవరన్నా అంటే వారు యేసుప్రభువును ఎరగనివారే. మార్కు సువార్త 4వ అధ్యాయం 11, 12 వచనాలు యేసుప్రభువు అన్నాడు. దేవుని రాజ్య మర్మము తెలుసుకొనుట మీకు అనుగ్రహించబడియున్నది. కాని వెలుపల యున్నవారు ఒకవేళ దేవుని వైపు తిరిగి పాపక్షమాపణ పొందుతారని వారు చూడడమైతే చూచి కనుగొనరు! వినడమైతే వింటారు గాని గ్రహించరు. అందుకే ఉపమానరీతిగా వారికి బోధించబడుతుంది. అందుకే సువార్తలలో మొదటిసగం ఉంది, రెండవ సగం ప్రకటన గ్రందంలో ఉంది. ప్రకటన గ్రంధం ప్రవచనాలన్నిటికి సేకర బిందువు. పరిశుద్ధాత్మే మనకు మహా మహోపద్యాయుడు. పరిశుద్ధాత్మ లేనిదే మర్మాలు మనకు బోధపడవు.

సింహాసనాసీనుడైన మహిమగల ప్రభువు



ప్రకటన గ్రంధంలో పూర్తిగా తెర తీయబడింది. యేసుక్రీస్తు యొక్క సంపూర్ణ ప్రత్యక్షం మనకు ఈ గ్రంధంలో కనిపిస్తుంది. యేసు శక్తి, యేసు మహిమ ఇందులో సంపూర్ణంగా కనబడతాయి. ప్రకటన అంటే రహస్యము కాదు, మర్మము కాదు. ఇది మహా ప్రత్యక్షం. రహస్యాలు బహిరంగమయ్యాయి. మరుగున ఉన్నది, దాచబడింది ఇప్పుడు బట్టబయలుచేయబడింది. దేవుని రాజ్యమర్మాలను దేవుడు బయలుపరచి ప్రకటిస్తూ ఉంటే మాకిది అర్థంకాలేదు అని కొందరంటారేమిటి? యోహానుకు వాటిని సూచించాడు. అనగా వాక్చిత్రములద్వారా, చిత్రపటాల ద్వారా, సంకేతాల ద్వారా, గుర్తులద్వారా మర్మాలను అందరికి అర్ధమయ్యేలా చూపుతున్నాడు, చెబుతున్నాడు. 2పేతురు 1:20 ఒకడు తన ఊహను బట్టి చెప్పడంవలన లేఖనములలో ఏ ప్రవచనము పుట్టదని మనము గ్రహించాలి. ఏ వచనాన్ని ప్రత్యేకంగా వివరించలేము గాని బైబిలులోని సత్యమంతటితో భాగంగా ప్రతివచనాన్ని సంబంధపరచి వివరించాలి. ఇది మానవుల ఊహాపోహలు కావు. పరిశుద్ధాత్మ ప్రేరితమైన గ్రంధమే దేవుని వాక్యము. ప్రకటన గ్రంధంలోని సంకేతాలు వాస్తవ సత్యాన్ని గ్రహించడానికి దోహదపడతాయి. సత్యం దానిని సూచించే సంకేంతం కంటే గొప్పది. వాస్తవ సత్యం సంకేతాన్ని మించింది. సత్యం గ్రహించాక సంకేతంతో పనేమిటి? ఇవన్నీ త్వరలో జరుగబోయే సంగతులు, ఇవి తప్పక సంభవిస్తాయి అనే నిశ్చయత మనకుంది. త్వరలో చాలా త్వరగా జరుగబోయే సంగతులు. పాఠకులూ! గ్రహించండి. ఇక్కడ ఒక క్రమం పాటించబడింది. దేవుడు, యేసుక్రీస్తు, దూత, యోహాను, దాసులు ఈ విధంగా దేవునితో మొదలై దేవుని దాసుల వరకూ ప్రసారమైన ప్రవచన ధార ఇదంతా. ప్రకటన గ్రంథం 3 వఅధ్యాయం వరకు ఈ లోకంలోని దృశ్యం. 4 వ అధ్యాయం పరలోక దృశ్యం. అనగా సంఘం ఇక్కడ లేదు. ఎత్తబడింది. అందుకే మళ్ళీ దేవదూతల ప్రస్తావన వచ్చింది. యోహాను దేవుని వాక్యమును గురించి, యేసుక్రీస్తు సాక్ష్యమును గురించి తాను చూచినంతమట్టుకు సాక్ష్యమిచ్చాడు. దేవుని వాక్యం, యేసుక్రీస్తు సాక్ష్యం, యేసే సజీవ వాక్యం, వ్రాయబడిన వాక్యం. ఇదంతా యేసునే ప్రత్యక్షపరుస్తుంది. ఆయనే సజీవ వాక్యం, సాక్ష్యము అనే మాట యోహాను రచనలలో 90సార్లు వస్తుంది. యోహాను సువార్తలో ఈ మాట 50 సార్లు వస్తుంది. యోహాను తాను చూచినంతమట్టుకు సాక్ష్యమిచ్చాడు. ఈ దర్శనాలకు యోహాను ప్రత్యక్ష సాక్షి. యోహాను చూచింది, వాక్చిత్రాలుగా రూపొందించబడింది. ప్రకటన గ్రంధమంతా ఒక దూరదర్శనం లాగా కనిపిస్తోంది. పరలోక తండ్రినుండి ప్రసారమయ్యింది. ఆయన నుండి ఆయన కుమారుని ద్వారా, దేవదూత ద్వారా, యోహాను ద్వారా దాసులకు ప్రసారం చేయబడింది. దేవునికి స్తోత్రం. యోహాను తాను చూచినదంతా వ్రాసాడు. యోహాను వినడమే కాదు చూచాడు కూడా. చూడడం, వినడం మాత్రమే కాదు, యోహాను తన పత్రికలో అన్నట్లు ఏది విన్నాడో, కన్నులారా ఏది చూచాడో, ఏది నిదానించి కనుగొన్నాడో, చేతులు దేనిని తాకి చూచాయో అది మనకు తెలుపుతున్నాడు. సమయం సమీపించింది. ఈ ప్రవచన వాక్యాలు చదివేవాడు ధన్యుడు. వాటిని చదివి ఇందులో వ్రాయబడిన సంగతులను గైకొనేవాడు ధన్యుడు. బైబిలు సత్యాలు దివారాత్రాలు ధ్యానించేవారు ధన్యులు. ప్రకటన గ్రంధంలో ఏడు ధన్యత లున్నాయి. ఆ ఏడింటిలో ఇది మొదటి ధన్యత. వాక్యాన్ని ఇంటి దగ్గర చదివే విశ్వాసి, సంఘములో వాక్యాన్ని చదివి, వినిపించే సేవకుడు అందరూ ధన్యులే. చదివేవారు, వినేవారు అందరూ ధన్యులు. ఈ గ్రంధమందు వ్రాయబడిన సత్యాలను గైకొనే వారు ధన్యులు. సమయము సమీపించింది. పెంతు కొస్తునాడు యేసుక్రీస్తు ఉద్యమ మైన సంఘం మొదలయ్యింది. యేసుక్రీస్తును గురించిన దర్శనం ఈ అధ్యాయంలో మనకందరికి చూపబడింది. ఆయన సంఘుఉద్యమము, ఆ తరువాత పరలోక దృశ్యాలు మనమీఅధ్యాయంలో చూడ బోతున్నాము. మహిమపరచబడిన క్రీస్తు మనకు ఈ అధ్యాయంలో సాక్ష్యత్కరిస్తాడు. అక్కడ నుండి భవిష్యత్తులోకి మన చూపు పొడిగించబడుతుంది.

(మిగతా వచ్చే సంచికలో)

# ప్రార్థన వేదిక

1. **కె.సరస్వతిభాయి - విశాఖపట్నం**
మనుమరాలు పరీక్షలు, మనుమడు ఉద్యోగం కోసం
2. **ఆర్.యల్.రావు - విశాఖపట్నం**
ముగ్గురు కుమార్తెల రక్షణ కోసం
3. **యమ్.శాంతకుమారి - మండపేట**
పెద్దబ్బాయి వివాహం, చిన్నబ్బాయి చదువు కోసం
4. **ఒ.రాములు - పార్వతీపురం**
సనీల్, సుష్మల చదువు, దేవునిలో ఎదుగుట కోసం
5. **డి.మృదుభాషిణి - కోడూరు**
కుటుంబంలోని అందరి కోసం
6. **జి.రిబ్కమ్మ - కలసపాడు**
జోయల్ రత్నరాజు ఆధ్యాత్మిక క్షేమం, ఉద్యోగం కోసం
7. **ఎ.శాంతకుమార్ - చిత్తూరు**
కుటుంబ సభ్యుల క్షేమం కోసం
8. **జి.కృపారావు - పొదిలి**
భార్య ఉద్యోగం ట్రాన్సఫర్ కోసం
9. **బి.ఇమ్మానయేలుబాబు - వాల్తేరు**
వివాహం కోసం
10. **సి.హచ్.కళ్యాణి - సికింద్రాబాద్**
దేవుని కాపుదల, భయాందళనల నండి విముక్తి కోసం
11. **సి.హెచ్.జి.సుదర్శనరావు - హైదరాబాదు**
వినయ్‌పాల్ కుటుంబం, జ్యోతికిరణ్ కుటుంబం కోసం
12. **పి.ఆర్.రాజేశ్వరి - విజయవాడ**
కుటుంబం, శాంతి, సమాధానం, ఆరోగ్యం కోసం
13. **ఎ.ఆశీర్వాదం - ప్రకాశం జిల్లా**
కుమారుని కోసం, భార్య కోసం
14. **కె.క్రిష్టోఫర్ - కొత్తగూడెం**
పాప ఆరోగ్యం, కుటుంబ పరిస్థితి, సంస్థ కోసం
15. **బి.దేవ - రెంటచింతల**
ప్రవీణ్ తిరిగి ఇంటికి త్వరగా వచ్చుట, పాప చదువు కోసం
16. **యన్.సత్యనారయణ - విశాఖపట్నం**
సతీష్, శ్యాం చదువు ఉద్యోగం కోసం
17. **పి.మేరీ - నరసాపురం**
గ్యాస్టిక్ నొప్పి, షుగర్ నుండి స్వస్థత కోసం
18. **జె.పింకిపాప - మహబూబ్‌నగర్**
చదువులో శ్రద్ధ, ఆరోగ్యం కోసం
19. **కె.పద్మభాయి - జి.మామిడాడ**
చిన్నకుమారుని ఉద్యోగం, ఆరోగ్యం కోసం
20. **కె.వరలక్ష్మి - రాజమండ్రి**
అల్లుడు ఉద్యోగం, భర్త ఆరోగ్యం, కుమార్డు తిరిగి వచ్చుట కోసం
21. **వి.మల్లీశ్వరి - గొల్లపూడి**
స్థలం అమ్ముడవడం కోసం
22. **వై.శ్యామలరావు - విజయనగరం**
మోజెస్, దేవిడ్‌రాజు, స్కూల్ సమస్య కోసం
23. **యన్.చంద్రలీల - ఉయ్యూరు**
ఆరోగ్యం, కుమారుని కోసం
24. **వి.మార్కుకుమార్ - వాడేపల్లి**
నూతన మందిరం నిర్మాణం పూర్తిఅగుట కోసం
25. **జి.అన్నేజోసఫ్ - భువనేశ్వర్**
ఎంజల్, జాషువల కోసం
26. **దేవిడ్ బాలప్ప - అనంతపూర్**
ఆరోగ్యం, పెన్షన్, పిల్లల కోసం
27. **యస్.కాంతమ్మ - పులివెందుల**
కిషోర్ (భారంగా ప్రార్థిచగలరు) కోసం
28. **యస్.జయమణి - గాజువాక**
కాళ్ళనొప్పి నుండి స్వస్థత, ఆరోగ్యం కోసం
29. **పి.డి.ప్రశాంత్ కుమార్ - గాజువాక**
చిన్నకుమారుని ఉద్యోగం, రావలిసిన డబ్బు వచ్చుట కోసం
30. **పి.రవికుమార్ - నిడదవోలు**
తల్లిదండ్రుల ఆరోగ్యం, రవి ఇందిరల గర్భఫలం కోసం

## మెదడుకు మేత

# 12 నదులు, 12 నెలలు, 16 న్యాయాధిపతులు

కూర్పు - పాస్టర్ పి.ప్రతాప్ కుమార్

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| యా | దో | పు | కు | మై | గో | పీ | నో | శె | స | బా | ను | ల్యో | కొ |
| వా | యీ | జీ | రా | ను | షో | జూ | సీ | మ్సో | కి | మూ | తు | లో | వె |
| లు | షో | రు | బా | ను | టే | కె | ను | బా | నా | దె | యే | బో | ఏ |
| ర్నో | యే | ను | రు | గి | ష | బె | అ | దా | రు | కా | అ | లు | ష్గ |
| బ్ | ఆ | త్ని | ర్దా | త | ద్యో | ఏ | తు | లా | తో | బ్దో | ను | ఏ | కు |
| తు | మె | ఎ | ఒ | యో | ఇ | ను | లూ | బీ | ను | ర్నో | ము | లె | నీ |
| లె | బా | కు | హు | పు | బ్సా | జీ | రు | లు | అ | నో | మె | బూ | త |
| కె | ఫ | శె | ఏ | దు | ను | లు | యే | క్ష | మూ | బీ | బ్సా | మ్మూ | ఫ్తా |
| ఏ | బా | బు | ర్వ | త | రు | షో | ఫ్తా | హు | అ | హి | జు | ఎ | లా |
| ను | లీ | రు | బీ | గో | నీ | జూ | కీ | యె | ద్దె | దు | ను | ఊ | బా |
| రు | ఫ్ర | వు | రా | అ | ఫ | ము | యూ | కె | సు | టీ | తో | అ | ను |
| అ | ష్గ | బూ | స్లే | బొ | ను | ర్వ | లు | సీ | ఫ్ర | శె | బా | వా | లా |
| బీ | లు | ష | బు | కి | దె | కి | రు | యూ | స్లే | నా | సీ | వు | హి |

1. యోర్దాను (ఆది 32:10)
2. అబానా (2రాజు 5:12)
3. అర్నోను (ద్వితీ 2:36)
4. కెబారు (యెహె1:1)
5. యూఫ్రటీసు (ఆదికా 2:14)
6. గోజాను (2రాజు 5:10)
7. కానా (యెహో 16:8)
8. కీషోను (న్యాయా 5:21)
9. ఫర్పరు (2రాజు 5:12)
10. పీషోను (ఆదికాం 2:11)
11. హిద్దెకెలు (ఆదికాం 2:14)
12. ఊలా (దాని 8:16)

1. అబీబు (నిర్గమ 13:4)
2. జీపు (1రాజు 6:1)
3. సీవాను (ఎస్తేరు 8:9)
4. తమ్మూజు (యిర్మి 39:2)
5. ఆబ్ (సంఖ్యా 33:38)
6. ఏలూలు (నెహె 6:15)
7. ఏతనీము (1రాజు 8:2)
8. బూలు (1రాజు 6:38)
9. కిస్లేవు (ఎజ్రా 10:9)
10. టేబెతు (ఎస్తేరు 2:16)
11. అదారు (ఎస్తేరు 3:7)
12. శెబాతు (జెకర్యా 1:7)

1. ఒత్నీయేలు (న్యాయా3:9)
2. ఏహూదు (3:15)
3. షమ్గరు (3:31)
4. దెబోరా (4:5)
5. బారాకు (4:6)
6. గిద్యోను (6:36)
7. అబీమెలెకు (9:1)
8. తోలా (10:1)
9. యాయీరు (10:3)
10. యెఫ్తా (11:11)
11. ఇబ్సాను (12:8)
12. ఏలోను (12:11)
13. అబ్దోను (12:13)
14. సమ్సోను (16:30)
15. ఏలీ (1సమూ 4:18)
16. సమూయేలు(1సము7:15)

**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.

2. పూర్తిచేసిన గ.ను.క. లు నవంబర్ 25లోపు, ఇతర రాష్ట్రాలవారు పత్రిక అందిన వారంలోగా మాకందేటట్లు పంపాలి.

పూర్తి చేసి పంపిన వారి పేరు.........................

స్పందన కోడ్ నంబరు ...............................

ఊరి పేరు ............................

# నవంబర్ గళ్ళ నుడి కట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ⊗ | ⊗ | 3 | | | |
| | ⊗ | | ⊗ | 4 | | | ⊗ | ⊗ | ⊗ |
| 5 | | | ⊗ | | ⊗ | 6 | | 7 | |
| | ⊗ | ⊗ | 8 | | | ⊗ | ⊗ | | ⊗ |
| ⊗ | 9 | | | ⊗ | ⊗ | 10 | | | ⊗ |
| 11 | ⊗ | ⊗ | | ⊗ | 12 | ⊗ | ⊗ | ⊗ | 13 |
| 14 | | | | ⊗ | 15 | | 16 | | |
| | ⊗ | ⊗ | ⊗ | 17 | | ⊗ | | ⊗ | |
| | ⊗ | 18 | ⊗ | ⊗ | | ⊗ | | ⊗ | |
| ⊗ | 19 | | | | ⊗ | 20 | | | |

## అడ్డం

1. దీవెన వచనములను పలుకుటకై - - - - కొండమీద నిలువవలెను. (ద్వితీ)
3. జ్ఞానమునకు సువర్ణము సాటియైనది కాదు, దాని విలువ కొరకై వెండి - - - - (యోబు)
4. - - - కంటెను నేను తెల్లగా నుండునట్లు నీవు నన్ను కడుగుము. (కీర్త 50-100)
5. నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చిన - - - గొప్పదైయున్నది. (తిమోతి)
6. నీతిమంతుల మరణము వంటి మరణము నాకు - - - - గాక. (బిలాము)
8. దేవుడు - - - మనవి ఆలకింపడుని యెరుగుదుము. (యోహాను)
9. యజమానుని చిత్తముచొప్పున జరిగింపక ఉండు దాసునికి అనేకమైన - - - తగులును. ( )
10. నాకు బహు దుఃఖమును, నా హృదయములో - - - వేదనయు కలవు. (రోమీయులతో పౌలు)
14. మోసపోకుడి దుష్టసాంగత్యము మంచి - - - - ని చెరుపును. (కొరింథీ)
15. ఎపఫ్రా కొలొస్సీవారి కొరకును, - - - - - వారి కొరకును, హియెరాపొలివారి కొరకును బహు ప్రయాసపడుచున్నాడని పౌలు సాక్ష్యమిచ్చాడు. (కొలొస్సీ)
17. నేను వారిని విమోచించియున్నాను గనుక వారిని - - వేసి పిలిచి సమకూర్చెదను. (జెకర్యా)
19. ఒక కుటుంబమందు - - - - మనుష్యులుండినను వారు చత్తురు. (ఆమోసు)
20. పసిపిల్లలను, యౌవనులను నాశనము చేయుటకై - - - - మన కిటికీలను ఎక్కుచున్నది. (యిర్మీయా)

## నిలువు

1. 'నేను ప్రార్థన చేసి వచ్చువరకు మీరిక్కడ కూర్చుండు'డని యేసు తన శిష్యులతో - - - - అనబడిన చోటికి వచ్చి చెప్పాడు. (మార్కు)
2. సాత్వికమైన మనస్సు శరీరమునకు - - - (సామె)
3. అన్యాయస్థుడైన గృహనిర్వాహకుడు అచ్చియున్న రెండవవానితో నూరు - - - గోధుమలని వ్రాసుకోమన్నాడు. (లూకా)
4. నేను పవిత్రుడగునట్లు - - - తో నా పాపము పరిహరింపుము. (కీర్త 50-100)
7. ఓడ నడుపువాని ఉద్దేశము చొప్పున మిక్కిలి చిన్నదగు - - - చేత ఓడ త్రిప్పబడును. (యాకోబు)
8. మీరందరు ఏకమనస్కులై యొకరి సుఖదుఃఖములయందు ఒకరు - - - - సహోదర ప్రేమ గలవారైయుండుడి. (పేతురు)
11. పౌలు - - - - యూదులు పౌలును చంపవలెనని పొంచియున్నారని విని కోటలో ప్రవేశించి పౌలుకు ఆ సంగతి తెలిపాడు. (అ.కార్య)
12. ప్రతిమనుష్యుడు కిరాతుడై తన సహోదరుని కొరకు - - - ఒగ్గును. (మీకా)
13. ఒకని ప్రాణమునకు వాని ఐశ్వర్యము - - - - - చేయును. (సామె)
16. తన - - - - శరీరము మీద నారబట్ట వేసికొని యున్న యొక పడుచువాడు..(మార్కు)
18. పెండ్లికుమారుడు అంతఃపురములోనుండియు, పెండ్లికుమార్తె - - లోనుండియు రావలెయును. (యోవేలు)

# SPANDANA 2011 CALENDAR



















Size : 15x20 Inches
90 GSM Art Paper

Size : 11.5x20 Inches
90 GSM Art Paper

నూతన సంవత్సర క్యాలండర్లు ముచ్చటగొలిపే డిజైన్లలో సిద్ధపరచబడి వున్నాయి. మీ చర్చ్ అడ్రస్‌తో ప్రింట్ చేసుకోవచ్చును.
పాకెట్ క్యాలండర్లు, వాగ్ధానాలు సిద్ధంగా వున్నాయి. కావలసిన వారు క్రింది అడ్రస్‌కు సంప్రదించండి.

## స్పందన ఆఫ్‌సెట్ ప్రింటర్స్

డోర్ నెం. 29-7-28, విష్ణువర్ధనరావు వీధి, సూర్యారావుపేట,
విజయవాడ-2. ఫోన్: 0866-2430148, సెల్: 9440280158
Email: spandanadavid@yahoo.com

# SPANDANA 2011 CALENDAR



















Size : 15x20 Inches
90 GSM Art Paper

Size : 11.5x20 Inches
90 GSM Art Paper

నూతన సంవత్సర క్యాలండర్లు ముచ్చటగొలిపే డిజైన్లలో సిద్ధపరచబడి వున్నాయి. మీ చర్చ్ అడ్రస్‌తో ప్రింట్ చేసుకోవచ్చును. పాకెట్ క్యాలండర్లు, వాగ్ధానాలు సిద్ధంగా వున్నాయి. కావలసిన వారు క్రింది అడ్రస్‌కు సంప్రదించండి.

## స్పందన ఆఫ్‌సెట్ ప్రింటర్స్

డోర్ నెం. 29-7-28, విష్ణువర్ధనరావు వీధి, సూర్యరావుపేట,
విజయవాడ-2. ఫోన్: 0866-2430148, సెల్: 9440280158
Email: spandanadavid@yahoo.com